విడిప్రతిక ౧అణా

గోలకొండపత్రిక

(1276)

ప్రతి సోమ, గురువారములందు ప్రకటింపబడును

సం॥ చందా రూ. ౬ | ఆగష్టు ౨౭ వ తేది ౧౯౩౬ గురువారము | అర్ధ సం॥ చందా రూ ౩

సంపుటము ౧౧ | తూపుబజారు, హైద్రాబాదు - దక్కన్. | సంచిక ౩౨

శా. శ. ౧౮౫౮ — శ్రీధాత సం॥ అధిక భాద్రపద శు॥ ౧౦ గురువారము. — ౨౧ మొహరం ౧౩౫౫ హి.

దస్తావేజుల రిజిష్ట్రీ: దేశభాషలు.

వ్యాసకర్త

శ్రీయుత మందుముల రామచంద్రరావు గారు,

హైకోర్టు వకీలు

ఆంధ్ర మహాసభవారు అనేక సభలలో అనేక తీర్మానములు చుపినప్పటికిన్నీ, జిల్లాలలో జరిగే వ్యవహారములు పత్రముల దస్తావేజుల రిజిష్ట్రీ వ్యవహారములు ఉర్దూభాషలో (బ్రిటిషు ఇండియాలో నున్న పద్ధతుల ప్రకారం) ఇక్కడ నిజామురాష్ట్రములోని దేశభాషల లో జరుపుటకు తగు ఏర్పాట్లు చేయుట ప్రజలకు న్యాయముగాను సౌకర్యము కూర్చునదిగాను ఉండుననియు, దేశీయులకు తమ వ్యవహారములు తెలుసుకొనుటకు తగిన అవకాశము కలిగించగలదనియు, తీర్మానములు గావించి, ప్రభుత్వమువారిని ప్రార్థించిరి. కాని ఫలిత మేమియు కలుగలేదు. దీనికి సంబంధించిన తీర్మానము ఖమ్మములో జరిగిన ఆంధ్ర మహాసభలో కూడ అంగీకరించియుండిరి. దీనిని అచరణలో పెట్టు సందర్భములో ప్రభుత్వమువారికంపి ప్రార్థింపగా, వారు అనుగ్రహించిన జవాబు యేమనగా, ఇక్కడి న్యాయస్థానముల భాష ఉర్దూ ఉండటముచేత ఈ కోర్కెపై ఏమియు చేయ వీలులేదనిరి. ఇందుచే ప్రజలలో చాలా గాభరా ప్రబలినది. కాని అంతగా విచారించవలసిన [illegible] ప్రస్తుతము అమలులో నున్న [illegible] చట్టమును, శాసనమును సం[illegible]లవల్లను, పత్రముల రిజి[illegible] దేశభాషలలో పత్రములు [illegible] రిజిష్ట్రీచేయించుకొనుటకు వాక్కులు [illegible]డుచున్నవి. ఈ వాక్కులున్నట్లు [illegible] ఏమేమి ఆధారములున్నవో ఆ వివరమంతా శీర్షికలో వివరింపబడుచున్నవి. ఇంతవరకు దేశీయులకు ఈ విషయములు తెలిసియుండక పోయినట్లైతే ఇకముందు తమ తమ పత్రములు దేశభాషలలోనే వ్రాసుకొని వాటిని రిజిష్ట్రీచేయించుకొని [illegible]ము పొందవచ్చుననియు, ఇతర భాషలలో వ్రాయించే వ్యయప్రయాసలు [illegible] అనవసర ఆనందముతో [illegible].

రిజిష్ట్రీల శాసనము మహా ఘనతవహించిన నిజాము గారి రాష్ట్రములో ౧౩౨౧ ఫసలీలో శాసనసభచే అంగీకృతమైనది. ఈ రిజిష్ట్రీ శాసనము బ్రిటిషుఇండియాలో అమలులో నున్న ౧౯౦౮ వ సంవత్సరపు రిజిష్ట్రీశాసనమును సరిగా పోలియుండును. వారిని కాపీగా నున్నది. బ్రిటిషుఇండియాలోని ప్రజలకు తమతమ ప్రాంతీయ భాషలలో సమస్తపత్రములు వ్రాసుకొని రిజిష్ట్రీ చేయించుకొనే హక్కు కలదు. అక్కడి శాసనముకూడ శాసనముగ నిచ్చుచున్నది. దేశభాషలలో పత్రములు వ్రాసి రిజిష్ట్రీకి తేవలెనప్పుడు రిజిష్ట్రీ అధికారి రిజిష్ట్రీ చేయుటకు ఒప్పుకొనుట, అక్కడి రాజభాష ఇంగ్లీషులో లేకపోయినంత మాత్రమున నిరాకరింపక, తప్పక రిజిష్ట్రీ చేయవలసియున్నది. అదే ప్రకారము నిజామురాష్ట్రములోను అక్కడివలె [illegible] అమలులో ఉన్నది. చాలకాలము నుండి [illegible] లో కొన్ని పరిస్థితులు [illegible] [illegible].

ముతో సరిగా శబ్దశ్లేషము ఒకేరీతిగ నున్నపుడు అక్కడ ఉన్న ఆచారమే మనదగ్గరకూడ అమలులో ఉండవలయునుగదా! దేశీయులు ఏవో కారణాంతరముల చేత. తమకు బ్రిటిషు ఇండియాలో నున్నట్టి రిజిష్ట్రీకి సంబంధించిన వాక్కులు లేవని భ్రాంతిపడినారు కాబోలును. ఈ భ్రాంతివల్ల అట్టి వాక్కులు తమకున్నవని గ్రహించనందున, రోజురోజు తిప్పలుపడుచు, కష్టాల పాలై అన్యభాషయగు ఉర్దూలో పత్రములు వ్రాయించుకొని వ్యయప్రయాసలకు గురియై పోవుచున్నారు. రిజిష్ట్రీ అధికారుల దృష్టికూడ ఇప్పుడు అమలులోనున్న శాసనములోని ఈభాగము పైన, తత్సంబంధమగు ఉపనియమముల పైనను ప్రసరించలేదు కాబోలును. అందుచేత నూతనముగా సాంప్రదాయములు, అమలులోనున్న శాసనమునకు భిన్నముగా మనవద్ద ఏర్పడినవని యూహించుటకు అవకాశము లు గలవు. ఈవిషయములను దేశీయులు సరిగా గమనించి, లాభమును పొందవలె కోరుచున్నాను.

[౧] రిజిష్ట్రీశాసనము ౧౨వ దఫా ఈవిధముగా నున్నది. "ఏదేని పత్రముయొక్క భాష రిజిష్ట్రీ అధికారి తెలుసుకొనజాలకుండిన, మరియు ఆభాషకు సర్వసాధారణముగ ఆజిల్లాలో వ్యాప్తిలేనిపక్షమున, అంతట రిజిష్ట్రీ అధికారి ఆట్టి పత్రమును రిజిష్ట్రీ చేయుటకు నిరాకరించును. ఆజిల్లాలో సర్వసాధారణముగా వ్యాప్తిలోనున్న భాషలలో తర్జుమా చేయించి, అసలుపత్రము ప్రతి ఇంకొకటి దాఖలుచేసి రిజిష్ట్రీకొరకు కోరినట్లైతే రిజిష్ట్రీ చేయవలయును."

పైన గీతలు కొట్టిన భాగములు జాగ్రత్తగ పరిశీలించి తెలిసికొనవలెనని రిజిష్ట్రీకొరకు దాఖలైనపత్రముయొక్క భాష రిజిష్ట్రీఅధికారికి తెలిసియుండవలెను: మరియు ఆభాష ఆజిల్లాలో సర్వసాధారణముగా వ్యాపించియుండవలెను. అనగా ఆజిల్లాలోని సాధారణ భాషలో పత్రముండి, ఆభాష రిజిష్ట్రీఅధికారికి తెలియకపోయినచో, దానితర్జుమా దాఖలుచే యవలెనని తాత్పర్యము. రిజిష్ట్రీకొరకు కోరే వ్యక్తిపై ఏ విధమైన [illegible] జిల్లాలో సర్వసాధారణముగా వ్యాప్తి లోనున్న భాషయైనప్పుడు [illegible] రిజిష్ట్రీ అధికారి తప్పక ఆజిల్లాలోని సాధారణ భాషలో [illegible] వ్రాయబడిన [illegible] పత్రములకు తర్జుమా [illegible] నిర్బంధము [illegible] కులుగునా. అన్యభాషలలో పత్రము వ్రాయబడినప్పుడు జిల్లాలోని సాధారణమైనభాషలో తర్జుమా దాఖలు చేయవలయునని స్పష్టముగా నున్నప్పుడు ఆసలుపత్రమే ఆజిల్లాలోని సర్వసాధారణమైన భాషలో వ్రాయబడియున్నచో, దీనిని తప్పక రిజిష్ట్రీ చేయవలయునుగదా!

ఉదాహరణము:— మహబూబునగరము జిల్లాలోనున్న రాముడనే వ్యక్తి ఒకపత్రము ఇంగ్లీషులోకాని, మరాటీలోకాని, వ్రాసినచో అక్కడి రిజిష్ట్రీ అధికారి ఎదుట రిజిష్ట్రీకొరకు కోరిన. ఈసందర్భములో పై ౧౨ వ దఫా ప్రకారము, ఆతడు తప్పక ఆజిల్లాలోని సర్వసాధారణమైన భాషయగు తెలుగులో దాఖలు చేయవలయుననియు. తెలుగులో తర్జుమా దాఖలైనపిదప రిజిష్ట్రీ చేయవలయునని యున్నట్లు మనకు తెలియుచున్నది. ఇదేరాముడు అసలుపత్రము ఆజిల్లాలోని సర్వసాధారణమగు భాషలో ప్రస్తుతము మనకు తెలుగులో వ్రాసినదానిని రిజిష్ట్రీకొరకు కోరినచో, దీనికి మరల ఇతరభాషలలో తర్జుమా దాఖలు చేయవలయునని నిర్బంధపెట్టుటకు వీలులేదు.

బ్రిటిషుఇండియాలో ఈదఫాకు సరియగు దఫా ౧౯ వది చూడదగినది. Section [19]:— If any document duly presented for registration be in a language which the registering officer does not understand, and which is not commonly used in the district, he shall refuse to register the document, unless it be accompanied by a true translation into a language commonly used in the district and also by a true copy.

[౨] రిజిష్ట్రీ శాసనముదఫా [౫౬]:— పై ౧౨ వ దఫాప్రకారము పత్రములు ఆజిల్లాలోని సర్వసాధారణమైన భాషలలోకాక, ఇతర భాషలలో వున్నయెడల, ఆజిల్లాలోని సర్వసాధారణమైనభాషలో తర్జుమా దాఖలు చేయుటకు నిర్బంధపెట్టవలయునుగదా! ఈనియము దాఖలైన తర్జుమా ఈ [౫౬] వ దఫాప్రకారము అసలు పత్రముగానే పరిగణింపబడును. ఇంగ్లీషు శాసనదఫా [౬౨].

[౩] దఫా [౬౦]:— రిజిష్ట్రీ ఇన్స్పెక్టరు జనరల్ రిజిష్ట్రీ [ఇన్స్పెక్టరు జనరల్ రిజిష్ట్రీ] ఈదఫానుసరించి, కొన్ని కొన్ని విషయములలో ఉపనియమములనిర్ణయించి, సర్కారువారి అనుమతి పొంది జరీదాద్వారా ప్రకటించవచ్చును. ఈ నిప్రకారము ప్రతిజిల్లాకొరకు సర్వసాధారణమైనభాష ఏదని నిర్ణయించ వలయును. ఇంగ్లీషు శాసనదఫా [౬౯ (౧) B]

ఏదేని జిల్లాలో వివిధభాషలు వాడుకలో నున్నచో, పరిస్థితులననుసరించి, సర్వసాధారణమైనభాష ఏదని స్పష్టీకరించబడును.

[౪] రిజిష్ట్రీ శాసనసంబంధమగు ఉపనియమములలో దఫా (౪౨):— రిజిష్ట్రీఅధికారి కొన్ని సందర్భములలో రిజిష్ట్రీ ఆపివేయును. దనిప్రకారము పత్రముల భాష, జిల్లాలోని సర్వసాధారణమైన భాష కాకయు, రిజిష్ట్రీఅధికారి ఆభాషను తెలుసుకోజాలక యున్నచో, రిజిష్ట్రీ ఆపివేయును. పై రిజిష్ట్రీ శాసనముయొక్క [౧౨] వ దఫాలో వివరింపబడిన ప్రకారము జిల్లాలోని సర్వసాధారణమైనభాష కానిపక్షమున రిజిష్ట్రీచేయుటకు నిరాకరించును.

పైనుదహరింపబడిన వివరములవల్ల నిర్ణయమగునది ఏమనగా జిల్లాలో సర్వసాధారణముగా వాడుకలోనున్న భాషలో పత్రములు వ్రాసి రిజిష్ట్రీ చేయుటకు కోరినట్లైతే రిజిష్ట్రీఅధికారి నిరాకరించుటకుకాని, ఉర్దూలో తర్జుమా దాఖలు చేయుటకు నిర్బంధించుటకుకాని వారికి అవకాశము లేదు, తప్పక రిజిష్ట్రీ చేయవలసియుండును.

జిల్లాలభాషలు సర్వసాధారణముగా ఏవను నిర్ణయము, శాసనముల ద్వారాగాని, ఉపశాసనముల ద్వారాకాని చేయబడలేదు. ఉర్దూభాష జిల్లాల సర్వసాధారణ భాష అని ఎక్కడను చెప్పబడలేదు. మన నిజాము రాష్ట్రము భాషాపరముగా పద్ధతిపైన జిల్లాలు విభజింపబడినవి:—౧ తెలంగాణా, ౨ మహారాష్ట్రము, ౩ కర్నాటకము. తెలంగాణా జిల్లాలలో సర్వసాధారణమైన భాష తెలుగు. అందుచేత ఆంధ్రసోదరులును తమతమపత్రములను నిరాఘాటముగా తెలుగు భాషలో వ్రాసుకొనుటకును, రిజిష్ట్రీ చేయించుకొనుటకు హక్కులు గలవు. తమభాషలలో వ్రాసుకొనుటకు వారియొక్క అన్యాయము సంపూర్ణముగా గ్రహించవలెను, అనుమతు స్వయప్రయోజనములకు కూడ వినియోగించగలరు. కావున ప్రజల సౌకర్యార్థమై చాలా పాటుపడుచున్న మన దయామయ ప్రభుత్వమువారిచే గావింపబడిన రిజిష్ట్రీ శాసనములోని విశదమైన నిబంధనలయుద్దేశ్యములను జిల్లాలందరును, ముఖ్యముగా ఆంధ్ర సోదరులు గమనించి, ఇకముందైనను లాభము పొందుదురు గాక!

రెండు సంవత్సరములు గోల్కొండపత్రిక ఉచితము

విపరములకు ౧౦ వ పేజి చూడుడు

గోలకొండ కవుల సంచిక

చందాదారులకు	వెల	రు	౧
ఇతరులకు	"	"	౨

తిల్లిక - దీపము

వ్యాసకర్త.

తుమ్మల సీతారామమూర్తి చౌదరిగారు

(బాపట్ల హైస్కూల్ పండితుడు)

పైకిక [illegible] అంధ్రపత్రికలో శ్రీ మారేపల్లి రామచంద్రశాస్త్రిగారి వ్రాసిన లేఖను చదివినప్పుడు శ్రీ శ్రీపాద లక్ష్మీపతి శాస్త్రిగారు తిల్లిక పుస్తక ప్రారోచ్చత్తములగారి అసాధమాన [illegible] వ్రాసిన వ్యాసము ను సావధానముగా చదివితిని.

లక్ష్మీపతిగారు [illegible] అనుపదమునకు, తిర్యలిక, అను ద్రావిడపదము మూలమైయుండునని యు, దానికి కవి ప్రయోగము లభించినదనియు వాంపకంకరుండి ఒకలక్ష్యము చూపి ఇంత యాగాక సారంగు తమ్మయ్యారచియించిన వైజయంతీ విలాసము నందున ఈశబ్దము "తిరువళికు" అను రూపముతో ప్రయుక్తమైయున్నది

"క తిరువళికు మలపుమనపుడు
విగువళికు మలంచినపుడె దేవరదాసిగా
దిరువడిభుల్ కైంకర్యముం
బరువడిగావించుకొట్ల భావము గాదే"

(ద్వితీయాశ్వాసము—౨౫ వ పద్యము)

తిర్యలిక, తిరువళికు అను ఈపదములే తిల్లికకు, తిల్లికకు మూలములు ఈ "తిల్లిక" పదము ను లక్ష్మీపతిశాస్త్రిగారు తమగోదావరీ మండలములో వినలేదట వారివిద్యార్థులు వినియుండలేదట తెలుగు చరిత్రకారులు. అంధ్రభాషాభిమానులును, ఆసామాన్యులును అగు గుంటూరినివాసులిద్దఱుకూడ వినినాడుకను తాము విన లేదని శాస్త్రిగారితో చెప్పిరట గోదావరీ మండలములో "తిల్లిక" పదము లేకపోయిన పోవు గాక! గుంటూరిలోనున్న ఉన్నవ లక్ష్మీనారాయణగారు ఈపదమును, ఈచర్చకు పూర్వమే తమకవిత్వములో ప్రయోగించిరి కృష్ణామండలమునపుట్టి గోదావరీమండలములో చదివి, విశాఖపట్టణ మండలములో నివసించుచున్న మారేపల్లి రామచంద్రశాస్త్రిగారు నేడు ఈపదము ను ఎన్నడో తమరచనలో వాడిరి ఇంతియకాక గుంటూరుమండలములోని యొల్లతాలూకా లయందును ఈపదమును దీపార్థమున సామాన్యముగా వాడుచుంట నాకు బాగుగా తెలియును. కృష్ణామండలమునందును దీని ప్రచారము కలదని నామిత్రులు చెప్పుచున్నారు ఈవాడుక పట్టణములకు దవ్వై. విద్యాగంధమంతగా సెఱుంగనిపల్లెలలో, ముఖ్యముగా బ్రాహ్మణేతర జాతులలో తరచుగాకలదు ఇతర మండలములయందైనను దీనివాడుక ఉండకపోదు ఈవిషయము తెలిసికొనవలయునన్న పల్లెటూరి మనుసల్లను అడుగవలయును కవులయు, విఘంటుకర్తలయు ఎఱుంగని దవ్వయిన దేశ్యపదములు పెక్కులు వాడినోట వినగలము నాగరకులైనవారు సంస్కృత భాషా వ్యామోహము చే ఈతిల్లికను విసర్జించియుండురు ఈవ్యామోహమునకలన మనసంస్కృత పండితులు చెలరేగి దేశ్యశబ్దముల రూపుమాపిరి. "బుఱ్ఱ" అనవలో "ఛీ! పాపిష్ఠిభాష అన్నమని యనరాదా? అని రోసగించుకొను పండితులు మనకు మార్గదర్శకులుగా నున్నప్పుడు "తిల్లిక" శబ్దము కొన్నితావుల అడపోవుటలో వింతయేమి?

తిల్లికకు మూలమైన "తిరువళిక" శబ్దము తిరుపతియున్నగు వైష్ణవక్షేత్రములలో తమిళులు తెల్గులు కలసికొనినప్పుడు పడిగినదిగి యుల్లమారి మారి తెలుగులోనికి వచ్చినదనిగాని, ద్వీపద కవిత్వములో ఈపదమున్నదని గౌరవదొరగారు తమనిఘంటువులో, వాక్కునకుమాత్రమున వీరశైవమతముతో పాటు ఈపదము తెలుగువారిలో దూరినదనిగాని తలచుట కాధారము లేదు. ఇది ద్రావిడభాషాపదమని యొల్లరు అంగీకరించుచున్నప్పుడు తెలుగు కన్నడము, తమిళము మున్నగుభాషలకు తల్లియైన ద్రావిడ భాషనుండియే ఎన్నడోయిది వచ్చియుండునని తలంచుట సమంజసము. తెనుగు భాషలో సర్వనామములు, సంఖ్యావాచకములు మాత్రమే కాక విశేష్య, విశేషణాదులును పెక్కులు ద్రావిడ భవములకలవు గదా ఇవి మన భాషలోనికెప్పుడు ఎట్లు ప్రవేశించెనో నిర్ణయించుట సామాన్యకార్యము గాదు

సంస్కృత సంబంధముకలన ప్రాప్తించిన "దీపము" కంటెను, ద్రావిడ సంబంధముచే వచ్చిన "తిల్లిక" కంటెను ముందె తెలుగు జాతి ప్రజలు "పోలేరమ్మ" మొదలగు దేవతలనుపూజించునపుడు "దివ్వెము" పెట్టెడివారు దివ్వెమనగా దేవళ్లయెదుట వెల్గించుదీపము ఈదివ్వెము వైకృతమనికొందరన్నను అది వ్యాయ్యముకాదు ఏలయన అర్యనాగరకతవలన కల్గిన దేవపూజాదులయందు ఈపదము నెవ్వరును ప్రయోగింపరు ఇంతియగాక దేవళ్ల పూజాసంప్రదాయములో వాడుచున్న కొలుపు, ఎంజారు (పసుపు)పురము (కొలుపులలో దేవళ్లకువేయు కటేరము)గణము (ఆవేశము) మొదలగుపదములు శుద్ధదేశ్యములేగాని వైకృతములుగావు. కావున "దివ్వెము" కూడ దేశ్యమనుట సముచితము మరియు తెలుగునిచ్చు వస్తువులు తెలుగుదేశమున పూర్వమునుండియు కలవు. ఇది భిన్న భిన్న పరిమాణములతోనుండి అక్కరకొలంది మనపూర్వులు కనుచున్నవి [illegible] కొగవా చేతులుగు, పంజా, [illegible] జముము పన్నగు నామములు దేశ్యములు ఇవి భిన్నరూపములతో వెల్లునప్పుడు కావగగ్గిన తెప్పనారు బిర్యల్లు [illegible] ఇంటిలో దీపములు పెట్టుకొనుట యొలయింగినిం పల్కుట పరిపాక్యము

వ్యాఖ్యారోక్తమగు "దివ్వెము" నుండి దివ్వియు దివ్వె, దీవియ దీవయున్నగు రూపములు పర్పడెననుట సమంజసము సంస్కృత భాషాభిమానులగు మనపండితులకు తెలుగుసంస్కృతభవమనుటయు, ఎల్లతెలుగు పదములకును ఏదో ఒక అక్షరసామ్య మాధారముగా చూపి కొని ఒకసంస్కృతశబ్దము మాతృకయని చెప్పుట యు పరిపాటియైనది కావున నే "చేయు" శబ్దము నుండియు "చేయు[ధాతువు]కి, నుండియు మాచు [ధాతువు]నూచ్ నుండియు, పెప్పను, విజయముమండియు, వెలది, వనితనుండియు, పమిడె పాత్రమునుండియు, అరివేరము[కలము]. అరివీర్యమునుండియు, ఇంతి "స్త్రీ" నుండియు ఎనుము "పారంబ" నుండియు, ఉరువు రూపమునుండియు అవతారమైనవని సెలవిచ్చినారు. ఈదురన్యాయము దూరమైనచోగాని తెలుగునకు నిజమైన రాణింపురాదు. లక్ష్మీపతిశాస్త్రిగారికంటె సుప్రసిద్ధభాషా పరిశోధకులు ఒకానొక సాహెబయ్య కావించిన చంద్రభవవివరణము మీకిక కలదుదూయుటకంటె ఇట్టి లోపములను నివారించుటయొంతయు నావశ్యకమని మనవి సేయుచున్నాడను [అసూర]

చందాదారులకు

తమ ఉత్తర ప్రత్యుత్తరములలో ఖాతానంబరు తెలుపవలెను. లేదేని జవాబు ఇవ్వబడదు. తమ పేర్లు మేనేజరు పేర వ్రాయవలెను.

ప్రభుత్వపు ఋణములువచ్చునని ప్రజల సంతోషము

మహబూబునగరము: ౧౧ మెహరు

కోలకుర్తు కర్నూలు, తమరాబాదు మరియు కొల్లాపురి మొదలగు గ్రామములలో ప్రస్తుతము నడచుచున్న దక్కన్ మోటరు సర్వీసు బంద్ అగుటచే కొల్లాపురి ౨౦ తేదివరకు తీసిపోవుననియు, ఇకమీద అక్కడ ప్రభుత్వమువారి బస్సులు నడుపబడుననియు ప్రజలు చాలా సంతోషపడుచున్నారు. ప్రస్తుతము ముఖ్యముగుపటులు మాత్రము ఏర్పరచుచున్నారు. దక్కన్ మోటారు సర్వీసు ఉండ్లకాలములోని ఇబ్బందులు తొలగిపోవుకాలము వచ్చునని ప్రజలఆశ.

కూరగాయలక్రొత్తమార్కెటుల స్థాపన

తిలంపూరు: ౧౧ మెహరు

ఇటీవలనే రాయచూరు మండలాధికారిగా నున్న, శ్రీ ఉపమండలాధికారి [తివిబలె] గారు నగరావిశ్వేని కొన్ని రోజులు బసచేసి హిందూముసల్మానదీయదేవాలయములనుబహుశ్రద్ధతోపరిశీలించిరి కొన్ని మసీదులనుకూడ మండలాధికారిగారుప్రత్యేకముగా పరిశీలించిరి సెలజీగిమల తీసుకొనుచు సంవత్సరోత్సవములలో వీరెందుమూడు పర్యాయములు మసీదులలో దీపములు వెలిగించి, తాము ఎల్లప్పుడు తమకర్తవ్యము నెరవేర్చుచున్నటుల గ్రామాధికారుల నుండి యోగ్యతాపత్రముల సంపాదించుచుఅర్హులవిషయముపై పైఅధికారులు శ్రద్ధబూని ఏదియోనూతన విధానముకల్పింపగలరనియు, దీని నుండి అరోంగయోగ్యతాపత్రముల బాధుకతగిపోవుననియు ప్రజలు ఆశించుచున్నారు.

ఈగ్రామమున ప్రతిశుక్రవారము సంతజరుగును. ఈగ్రామమధ్యభాగములోఉన్న కూరగాయలమార్కెటును అక్కడినుండిమార్చి గ్రామమునకు ఒకమూలన స్థాపించుటకు లోకల్బోర్డువారు తీవ్రకృషి చేయుచున్నారు. కేవలక రవూర్లలోని ఉదయము ప్రాత కూరగాయల మార్చవలయుననియు, మార్చుటకు ... కొనవలెను బలాత్కారముగా ... ననియు గ్రామాధికారులద్వార [illegible]

అతిసుందరమైన వస్త్రములు

నేనేము క్రొత్తగా తెప్పించిన

1 యింగ్లీషు, బెల్జియం, జపాను ట్వీడ్లు అందరికీ యిష్టమైన అన్ని రకములు.
2 నాణ్యమైన శిల్కుషర్టింగులు
3 అద్దకము క్రేప్ జార్జెట్
4 క్రొత్తరకములు బనారసుచీరెలు.

యితరత్ర కొనుటకు ముందుగావచ్చి మాదగ్గర నిలవయున్న మాలుచూడుడు.

జి. మల్లయ్య వి. పెంటోజి

రఘునాథమల్ వస్త్రకుగట్టి.

సహారా ఎక్స్ట్రా

[illegible]

స్థానికవార్తలు

మరలప్రేమసింగు దబ్బా

(స్వ. వి.)

౧౭వ ఆగస్టువాడు ప్రేమసింగులను (సి. వి. డి.) ఋఫ్యాలుద్యోగి శ్రీవిశ్వనాథ పత్వనారాయణగారిని సాగనంపుటకై రైలుకువెళ్లి పెద్దమనుష్యులతో నీచముగా వర్తించినవార్తయిదివరలోకే ప్రకటింపబడి వార్తపత్రికలలో నాలుగుమూలలకు ప్రాకియుండెను. మరల తమరిని వెంటనే ప్రజలు మరచిపోదురేమోయని మొన్నటికవివారము ౧౬ మెహరునాడు వారుగల నాంపల్లిస్టేషనులో ప్రత్యక్షమైరి శ్రీయుత మాడపాటి హనుమంతరావుగారును, శ్రీయుత బూర్గుల రామకృష్ణారావుగారును ఓరంగల్లునుండి ప్రొద్దువనే రైలుదిగి మోటారులోకూర్చొని వెళ్లిపోవు సమయములో మోటారువద్దకి ఒక పోలీసుజవాను యుక్తముగావచ్చి అయ్యవుని పేర్లు వారివిలాసము వారివ్వవలెను తెలుపుమని నిర్బంధించగా వారుచెప్పుటకు నిరాకరించి వెళ్లిపోయిరని సంగతి తెలియుచున్నది.

దొంగ అగుపడుట, తిరిగిపారిపోవుట

(స్వ. వి.)

సికింద్రాబాదు: ౨౪-౭-౩౬

సికింద్రాబాదు, సెకండు బాజారుపటాలం వీధిలో, సుప్రసిద్ధవర్తకులగు శ్రీయుత అమ్మబోను వీరన్నగారి పాతబంగళాలో ఒకదొంగ పదిగంటలరాత్రికి ప్రవేశించి, తిరుగుటగాంచి, ఆయింటియందు కాపుగవున్నవాని గృహిణిచూచి, దొంగ దొంగయని కేకలిడగానే జనులందరు గుమిగూడిరి. ఈసమూహమునుగాంచి దొంగ బంగళాక్రిందికిపోయి దొరకకుండ పారిపోయెను. అనంతరము రాత్రి సంచరించు రక్షకభటులువచ్చి పదిగంటలకు యేదొంగ వచ్చునని జనులకుధైర్యమొసగి వెడలిపోయిరి.

ప్రయాణపుఖర్చులుజీతముననుబట్టికాదు

నిజాంప్రభువుగారు లేక వీరిమములు విదేశములకు లేక స్వదేశములలో ప్రయాణము చేయునప్పుడు వెంటవెళ్లు ఉద్యోగులప్రయాణవ్యయములు వేతనముల ననుసరించి గాక ప్రయాణమునను సరించి ఒక రాహదుల నిర్ణయించుటకు జిల్లారక్షక శాఖాధికారికి అధికారమీయబడినది

హైదరాబాదులో దొంగల బెదరింపులు

హైదరాబాదు: ౧౭ మెహరు

గతవిన వారములో ఇసామియాబజారులోని మోతీమార్కెటు, మరియు సుల్తానుబజారు వీధులలో ౧౦-౧౨ దొంగతనములు జరిగినటులను కొన్ని గుర్తుపట్ట కీలు కొనటులంట వస్తువులు దొంగిలింపబడినటులను తెలియుచున్నది.

సుల్తానుబజారులో రవిడెంటు కోరికమీపమున నొక కోమటివార దుకాణమునకు "నేడు రాత్రికి దొంగతనము జరుగగలదు. జాగ్రత్తగానుండుము." అని ఒక కాగితముపై వ్రాసి అంటించిరి. ఈకాగితము పోలీసువారి స్వాధీనమైనది. పోలీసువారిలో సంచలన పడిగా నున్నది.

[స్వ. వి.]

ఇట్లుండ సుల్తానుబజారులోఋఫ్యాపోలీసు సూపరింటెండెంటు ఆసు. ప్రభాకర్ గారి ఇంటిలో దొంగలుజొరబడి కొంతబంగార మెత్తుకొనిపోయిరని వినబడుచున్నది.

ఖజానాడబ్బు నగరమునకుతెచ్చువారి ప్రయాణవ్యయము

ప్రకృతము జిల్లాలలోనుండి హైదరాబాదునకువచ్చు భూవ్యాదాయము మొదలగుడబ్బుల వెంట కాపరిగా కోశాధిపతిలేక ఈశాఖకుసంబంధించిన ఉద్యోగులు నగరమునకు వచ్చుచుందురు. వీరి ప్రయాణవ్యయముల అనుమతి ఏజిల్లానుండి రాబడుచున్నదో ఉద్యోగులకు ఆజిల్లావారే ఇచ్చునారాలేక ఉన్నతాధికారులనుండి అనుమతి పడియవలయునా అనే సమస్య ఒకఅభియోగములో విచారణకు తేబడినందున "తిరావిలునుండి జిల్లాకుచేరుడబ్బు వెంటవచ్చువారి ప్రయాణవ్యయములకు మండలాధికారిగారే అనుమతి ఇచ్చునట్లు తీర్మానించబడినది

గైర్ముల్కీలను నియోగించుటకు రక్షకశాఖ సదరు నాజంగారికి అధికారము

ప్రభువుగారి ఫర్మాను

సమయమునను సరించి కానిస్టేబిలులను, హెడ్ కానిస్టేబిలులను మరియు సబ్ ఇన్స్పెక్టర్లను రెండు సంవత్సరములకుమాత్రము మాటికి ౧౦ వంతున గైర్ముల్కీలను ఉద్యోగులుగా ఏర్పరచుకొనుటకు ప్రభువుగారు ఫర్మానుద్వార జిల్లా రక్షకశాఖ సదరునాజంగారికి అధికారమిచ్చిరి.

దొంగలు పట్టుబడిరి

హైదరాబాదు. ౧౭ మెహరు

బెంగుళూరు దొంగల జట్టులో చేరియున్న ముగ్గురుమనుష్యులు సికింద్రాబాదునకువచ్చి నెలరోజులనుండి దొంగతనములు సాగించుచున్నారు. వీరు సికింద్రాబాదు ప్రజలను బెదరించుచుండిరి తర్వాత వీరు నాందేడుకు పారిపోయిరి. పోస్టుమాస్టరుయింట్లో తస్కరించిరి. వీరిని పోలీసువారు పట్టుకొన్నటులను, తస్కరింపబడినవస్తువులు లభించినటులను, పోలీసువారు యింకా పరిశోధన చేయుచున్నటులను తెలియుచున్నది

AGAINST

Diabetes mellitus

LOBULINA

The World's most efficient Anti-Diabetic Specific The Product of Swiss Serum & Vaccine Institute, Berne, Switzerland. If your Chemists do not have stock of LOBULINA send your order direct to the Sole Representative,

DR. JEAN F. STRANDGARD, DIABETES EXPERT, BANGALORE.

స్విడ్జర్లండు దేశములో ప్రపంచములోకెల్ల ప్రసిద్ధిజెందిన స్విస్ సిరంఅండు వాక్సిన్ యిన్స్టిట్యూట్, బెర్ను వారివల్ల తయారుచేయబడిన "లోబులీనా" అను అతిమూత్ర నివారిణి.

అతిమూత్రములో మెలిటస్ అను వ్యాధికి యిది సాటిలేనిదని ప్రముఖులైన అతిమూత్రవ్యాధి చికిత్సకులచే అభినందించబడి వాడబడుచున్నది. ఇప్పుడునేను ఇండియామొత్తములో అతిమూత్రవ్యాధులకున్ను, రక్తవృద్ధికిన్ని చికిత్సలుచేయుచున్నాను.దీనికినేను "లోబులీనా"కే ఋణపడియున్నాను.

ఉత్కృష్టతమ్ముత్తరములు ఇంగ్లీషులో

డాక్టరు జీన్ యఫ్. స్ట్రాంగుగార్డు

అతిమూత్రవ్యాధికి స్పెషలిస్టు.

బెంగుళూరు

ఆర్. ఆర్. గోపాల్

జనరల్ క్లాత్ మర్చంటు

వచ్చుచున్నది వచ్చుచున్నది

టూరింగు మోటరుకారు 1936 మాడలు

షోరూంలో పెట్టబడును. వచ్చిచూడుడు.

జూబ్లీ క్రొత్తస్టాకు గుడ్డలుకొనుడు

మావద్ద అయిదురూపాయల బట్టలుకొనువారికి ఒక బహుమాన టిక్కెట్టు యివ్వబడును.

జిల్లావారలకు ఆర్డరుపై వీ. పీ. ద్వారా తెప్పించుకొని టికెటులాభం పొందవచ్చును.

సదరు దుకాణము

ఆబిడ్ రోడ్

టెలిఫోను నెం [illegible]

పత్తర్ గట్టి

టెలిఫోను నెం. 576



గోలకొండ పత్రిక

భాత నామ సం॥ అధిక శ్రావణ శు॥ ౧౦

గురువారము

మన ఖుఫ్యాలు

గతవారవార్తను, ఈవారము వార్తను వారకులు చూచినచో ప్రేమసింగను వ్యక్తి తన ఖుఫ్యావృత్తిని నీట్టి పద్ధతులపై నడపుచున్నాని తెలియవచ్చును. హైదరాబాదు రాష్ట్ర ప్రభుత్వమునందలి కొందరు ఖుఫ్యాలు (సి. ఐ. డీలు) ఈ ప్రేమసింగు పద్ధతిపై వర్తించుటను మేము చాలమారులు వినియున్నాము, చూచియున్నాము. ఖుఫ్యాలైనవారు తాము ఫలానా వారమని చెప్పి బెదరించి ప్రజలను సమక్షముగా వచ్చి పేరులు వగైరాలు విచారించి నిర్బంధించుట చాల మోసకరమగు పద్ధతి. మాయెరిగినంతవరకు బ్రిటిషిండియాలో నిట్టిపద్ధతిలేదు. అచ్చటి సి. ఐ. డీలు జనులను, అందు పెద్దమనుష్యులను ముఖాముఖిగా నిర్బంధించరు. మరియు ఎవరైనను తమ పేరు చెప్పుటకు నిరాకరించినను వారు వారిపై తెగవులాటకుపోరు. తమ చాకచక్యమునంతయు వినియోగించి గుప్తముగా అట్టివారి వెంటబడి వారి ఖబరులను సంపాదించుకొందురు. కాని మనరాష్ట్రములో సులభమార్గము నవలంబించుకొందరు ఖుఫ్యాలు ఈ పద్ధతివలన గౌరవస్థులగువారికెంత మనోవ్యాకులతకాలహరణముకలుగునో ఊహించజాలకున్నారు. సుప్రసిద్ధులైనరాష్ట్రీయులనెరుగకున్నమానె సుప్రసిద్ధులైన రాష్ట్రీయులనైనను వారెరుగకుండిరి వారివృత్తియెందుకో తెలియరాకున్నది. ప్రభుత్వమువారిట్టి ఉపాయమునెరుగని సుఖజీవులకు వేరుపనులప్పగించి మంచివారిని పదవులపై నర్పించేని యిక ముందిట్టి సంఘర్షణములు జరుగకుండ కఠినాజ్ఞలను ఖుఫ్యాలందరికిని, పోలీసువారికిని జారీచేయుట చాలయవసరము.

రెండు వారముల క్రింద బమ్మ్య మరగవ్వాల గవర్నరుఅగు రాఘవేంద్రరావుగారు పోలీసులు జనులకు సేవకులై యుండుటను బాగుగా నేర్పుకొనవలెనని బోధించిరి. మరియు మనజిల్లా పోలీసు అధికారులైన హాలిన్సుగారును మొన్ననే యిట్టి అభిప్రాయమును ప్రకటించిరి. కాని ప్రేమసింగుగారికిని అట్టి యితరులకును ఈవిషయములు ప్రత్యేకముగా తెలుపబడలేదేమో! ప్రభుత్వమువారీ విషయమున తగుచర్య గైకొందురని సూచించుచున్నాము.

దొంగల భయము

కొన్నిరోజులవరకు సికింద్రాబాదులో జనులు దొంగలభయముతో అదరిపోయినారు. ఆదెబ్బతో లక్షలకొలది ధనమును ధనికులు ఇంపీరియల్ బ్యాంకులోను సెంట్రల్ బ్యాంకులోను దాచిపెట్టుకొనినట్లు వినుచున్నాము. ఈదొంగలభయముచే అక్కడిజనులకు కలిగిన ఆందోళనచే అనేకవిధములైన వదంతులు వ్యాపించినవి.

ఇపుడు ఈదొంగల భయము నిన్న మొన్నటినుండి సికింద్రాబాదులో నడలి మన హైదరాబాదునగరమునకు ప్రాకినట్లు వార్తలు తెల్పుచున్నవి. అభయముతోటి చక్కనవదంతులును వెంటబ్రాకినవి. ఈదొంగలు బైటిదేశపువారని చెప్పుచున్నారు. కానిఇటువంటి అధిక వ్యాప్తమైనదొంగలభయముండునపుడు, స్థానికులలో దొంగలకును మంచిఅవకాశము లభించుటచే పరిస్థితులు చాలవిషమించునని ప్రజలు భయపడుట సహజమే. ఇటువంటిసమయములలో లేనిపోనిభయములుకూడ వ్యాపించుటసాధ్యమే. కావున ఇట్టిసమయములయందు ప్రజలభయాందోళనములను పోలీసుఅధికారులు గమనించి నిజస్థితులను ప్రజలకు తెలిపి వృథాభీతిని పోగొట్టుట మంచిది.

దొంగముల్కీ ఉద్వాసన

ఆర్థిక శాఖవారి క్రొత్తనిబంధన

కర్నూలుసంస్థానము విద్యాపీఠవిద్యార్థి నిజాంసంస్థాన విద్యాపీఠములో తాను యోగ్యతాపత్రము సంపాదించితినని మోసగించి ఆర్థికశాఖలో నొక శాశ్వతమైనపదవిని సంపాదించెను. కొన్నాళ్లకర్నూలు హైస్కూలు విద్యార్థి స్థితిగతులు తెలిసిన నిజాముకాలేజీ విద్యార్థి యొకరికిది ఆశ్చర్యము కలిగించెను. ఈనాడు వ్యాసమలు తెరుంగ ఆర్థికశాఖవారు హైదరాబాదు విద్యాపీఠము నుండి రహస్యముగ వివరముల తెలుసుకొనగా ఉస్మానియా విద్యార్థికాదని తెలిసెను. వెంటనే ఆదొంగముల్కీని ఉద్యోగమునుండి తీసివేసి ఆర్థికశాఖవారు ఈ దిగువ విషయమును ప్రకటన గావించిరి.

ఇకమీదట మెట్రిక్ మొదలగు యోగ్యతాపత్రములు తెచ్చి ఉద్యోగము నపేక్షించు విద్యార్థి ఆ విషయమున ప్రథమమున విద్యార్థి ఏవిశ్వవిద్యాలయమునకు సంబంధించినవాడు అను విషయము చేయుట ఆశాఖ అధికారికి ముఖ్యము,

ఇదియునుగాక జీతముల బరావర్దు మంజూరు చేయునపుడు సదరు మహాసభవారియొక్క అక్షణ చేసుకయే జీతములనిచ్చు పద్ధతి మార్చవలెను.

మహిళామిత్రకాంతిసమాజము

హైదరాబాదు, గత మేహాయ — రామకోట (హైదరాబాదు) లో మహిళామిత్రకాంతి సమాజస్థాపనమును నిన్న ప్రధానమంత్రియగు మహారాజా సర్ కిషన్ ప్రసాదు బహద్దూరుగారు పరికించిరి. వీరిని రాజాబహద్దూరు వేంకటరామారెడ్డి మరియు ఇతరులు ఆహ్వానించిరి. ప్రస్తుతము కట్టించుచున్న ఈభవనమును చూచి తమసంతోషమును వెలిబుచ్చి, ఇక్కలి కృషిసల్పుచున్న రాణీ అంబాబాయి (రాజ్యాంబ) గారిని మిక్కిలి ప్రశంసించిరి. ఈభవనము నిర్మించుటకు రూ ౧౦౦౦ లు చందానిచ్చిరి.

క్రొత్తదారి

ఈపత్రికయందు వేలకొలది ముద్రితమయిన సువర్ణతంతువులను గూర్చియొకింత తెలుపవలసియున్నది. ఇదిక్రొత్తదారి త్రొక్కితిమని పలువురుతలంతురు. ఇట్టిపోటీలు ప్రతి దైనిక, వార, మాసపత్రికలకొకయంగమయినవి. ఈపోటీలు బహురూపములతో నున్నవి. కాని యిట్టిస్వరూపముతో ప్రకటింపబడునది కొలది పత్రికలందు మాత్రమే.

ఇంగ్లీషున కాంపిటీషను (Competition) లనునవి లేని పత్రికలరుదు. కాని యింతవరకును బయల్వెడలు పోటీలో వాల్గొనువారికి వానిని పూరించుటయందు బెడంగనగాని, యుక్తిగాని, బుద్ధిగాని యవసరము లేకుండెడిది, భాషాపరిజ్ఞానము సైతమంత యక్కరలేదు. నిఘంటు (Dictionarny) నన్వేషించి నొకేపదమునకుగల రెండు మూడు నాలుగు ప్రత్యుత్తరములను వేర్వేరుసమీకరణగావించి (Permutatin) చేసి వ్రాయవలసియుండెను. అయిదు ప్రశ్నలలో నొక్కొక్కదానికి రెండుప్రత్యుత్తరము లుండిన 2×2×2×2×2=32 ప్రతులలోనింపి పంపిన అందొక శుద్ధప్రతియుండును. సమస్యకొకే యుత్తరముండునటులను నిర్ణాతలిచ్చు సూచనల (Clues) లోనేమియునాధారము లభింపదు. ఇదంతయు నీ మొరటుపని మీదనైనను (32 ప్రతులంపిన), లేనిచో దైవము (Chance) మీదనైన నాధారపడియుండును.

అట్లుగాక, రెండేండ్లనుండియు బొంబాయిలోని ఇలస్ట్రేటెడువీక్లీ ఆఫ్ యిండియా (Illustrated weekly of India) లో కామస్ సెన్సు క్రాస్ వర్డు అనే పోటీలు మిక్కిలి యాకర్షణీయములయి, చెందఱో విద్యావంతుల నాకర్షించుటయేగాక ద్రవ్యమును వారలకిచ్చుచున్నవి. వానివలన వారిపత్రికావ్యాప్తియు మితముగనైనది. డబ్బు చెల్లించుచందాదారులు ౬౦,౦౦౦ (అరువదివేలు) కు మించిగలరు దీనివలన వారెన్నెన్నియో విధముల కొన్నికళల, కొందఱు విద్యాధికుల, దేశహితైకోద్యమముల కొన్నిటి నాచరింపగలుగుచున్నారు. పత్రికలవలనకొంతసంఖ్యకైనను ద్రవ్యలాభము పీడ కల్గినచో ప్రజలు క్రమముగా పత్రికాపఠనాభ్యస్తులగుదురు. తరువాత పత్రికాప్రియులునగుదురు. అపుడు పత్రికయొక్క సేవ సఫలము కాగలదు. పత్రికయొక్క విలువ నెడియు మెండగును, కావున నీదానోపాయమునైనను ప్రజలదృష్టి నాకర్షింప నీమార్గమును త్రొక్కితిమి. సువర్ణ తంతువులు (క్రాస్ వర్డ్ పజల్సు) (Crossword Puzzles) గా భావింపవచ్చును. ఈ చతురపటపునేతకు శబ్దములే నూలుపోగులు. వాడబడిన మాటలును తరచువాడుకలోనివే. ఖాళీగానున్న గదుల నింపుటకు సాయకారులైయుండు సూచన లొసంగబడినవి. ఉదాహరణార్థము రెండుసమస్యలు పూరించబడినవి. అటులనే తక్కినవన్నియు ఆలోచించి నవిమర్శగా నిర్ణయించుకొనదగును.

ఇట్టిప్రయత్న మపారమయిన మన భాషయందింతవరకును బయలుదేరినది కాదు. కారణము దుస్సాహ్యము. దీనివలన ఇంగ్లీషురాని పోటీలయందభిరుచిగల ఆంధ్రుల కామోదము గలుగునని నమ్ముచున్నాము. ఈ ప్రథమ యత్నమునకు మాకుగల ప్రోత్సాహమును బట్టి మున్ముందిది మంచి రొక్కపు బహుమానము లేర్పాటుచేయువిషయము నిర్ణయించుకొనవీలగును. దీని ద్రవ్యార్జన చేయదలంపులేదు. నిజాంరాష్ట్రమున నొకటే తెలుగువార్తాపత్రిక అగు గోలకొండ పత్రిక అభివృద్ధికే ఈమార్గ మవలంబించబడినది.

వ్యాపారస్థులకు టప్పావారి విశేష సౌకర్యములు

టప్పాశాఖవారి క్రొత్తవిధానము

టప్పాశాఖవారు ప్రజాసౌకర్యముకై వ్యాపారసంబంధమైన కార్డు, లిఫాఫాలఖరీదుల మొదట చెల్లించవలసిన అవసరము లేనట్టి ఒకవిధానమును ఏర్పాటుచేసినారు. ఎవరి పేర కార్డులేక లిఫాఫా పంపబడునో వారలకు అందించు టప్పాజవాను రొక్కముననూలు చేయును.

శాశ్వతముగా వ్యాపారము చేయువారలకు ముఖ్యముగా ఎవరికి వ్రాయవలసియుండునో వారిపేరు తెల్పుచు సమీపములోని సరుగారికి విన్నపము పెట్టుకొనిన ... శాఖ అధ్యక్షులనుండి అనుమతి, ముందుగానే వదిరూపాయి... ని ఒకసంవత్సరమువరకు వ్యాపా... ర్యమును అనుభవించవచ్చును, వ్యాపారసంబంధమైన కార్డులిఫాఫాల వెలలీక్రింద విధించబడినవి.

అరతులముకంటె ఎక్కువబరువులేని లిఫాఫా పాలీ ౧ పాయిలు, రెండున్నరతులముబరువుకంటె ఎక్కువలేనికవరు పాలీ ౧ ఆణా ప్రతిరెండున్నరతులములకు మరియు దీనితరువాతదానికి పాలీ ఒకఅణా ఒకజవాబుకార్డుకొరకు పాలీ ౪ పాయిలు.

అఖిలాంధ్ర కథకుల సమ్మేళనం

ఆగస్టు ౨౩, ౨౪ శుక్ర, శనివారములలో సాయంకాలము ౬-౮ గంటలనుండి హైదరాబాదు, సుల్తానుబజారులోని శ్రీకృష్ణదేవరాయ ఆంధ్ర భాషానిలయమందిరములో అఖిలాంధ్ర కథకుల సమ్మేళనము జరుగును. శ్రీవరదగిరి వేంకటరావుగారు బి.ఏ.ఎల్.ఎల్.బి. అధ్యక్షత వహించుటకు అంగీకరించినారు. సమ్మేళనంలో చిన్నకథలను గురించి, కథకులను గురించి వ్యాసాలు చదువబడును. స్త్రీలకు ప్రత్యేకస్థలము.

సనాతనధర్మప్రచారము

హైదరాబాదు (బేగంబజారు) సనాతనధర్మసభవారి ప్రచారకులగు పండిత నిత్యానందజీ ధర్మశాస్త్రాచార్యులవారు ప్రచారమునకై ఔరంగాబాదు వెళ్లియున్నారు. అక్కడినుండి హింగోలి, పర్బని, సేలూ, గంగాఖేడము మరియు పట్న మొదలగు గ్రామములలో కూడ ప్రచారమునకు వెళ్లనున్నారని తెలియుచున్నది.

లోకమాన్య విద్యార్థి సంఘ సభ

ఈసంఘమువారి జైత్రమాస ౮ మెహరు ౧౩౪౫ ఫ. శని. సంఘ కార్యదర్శియగు శ్రీయుత కే. హనుమంతరావు గారి అధ్యక్షతన సమావేశమాయెను. రెండు సంవత్సరముల క్రిందట మెట్రిక్యులేషను మరియు మాధ్యమిక తరగతి న్యాయశాస్త్రపరీక్షల కేంద్రములు ఏర్పాటు చేసినవిధముగనే మాద్రాసులోను, గడచిన సంవత్సరములోనే రెండు తరగతుల పరీక్షలలోకూడ (ప్రతిలో ఒక ప్రశ్నోత్తరముల) చేసిన పరీక్ష జరుగుటకు విచారించవలెననియు అధ్యక్షుని విశిష్టత నుండి కోరబడెను. ఈకోరిక సంఘసభ్యులు ఏకీభవించుచు ఈసమస్యను పరిష్కరించుటకు ప్రయత్నము చేయు అధికారము అధ్యక్షుల వారికే ఒసంగిరి. ఇంతటితో సభముగిసెను.

క్రొత్త హైకోర్టు న్యాయమూర్తుల నియామకావసరము

హైకోర్టు న్యాయమూర్తులలో కొందరు ఉపకారవేతనముపై విరమించు చున్నటులను మాతేనముగ రావుల న్యాయమూర్తులలో మతాలజాదుఖత్రీ ఖత్రీ న్యాయాధికారియగు మౌల్వి అబుసయీదు మిర్జాగారు నియోగించబడుదురనియు తెలియుచున్నది.

హైకోర్టు న్యాయస్థానమున ప్రభుత్వ న్యాయవాదియగు మౌల్వి ముస్తఫాఖాన్ గారు పెంక్షనులో న్యాయస్థానములో అదనపు న్యాయమూర్తి గా ఏర్పడనున్నారని తెలియుచున్నది.

అత్రాఫ్ బల్దా కొత్వాలుగారగు శ్రీయుత కోట్ట వెంకటరావుగారి ఉద్యోగకాల పరిమితి తీరి, విరమించుచున్నందున వీరికి సెల ౧౪ తే ౩-౬- ల ఉపకారవేతనము ఇచ్చుటకు ప్రభువు ఆజ్ఞ యొసంగిరి.

శ్రీమాన్ రావు సమాయిక మండలి హైదరాబాదు

విరాళము

శ్రీయుత తుంగా పోలయ్యగారు పై సంఘమునకు ౫౦ రు. విరాళముగ ధనము చేసిరి. వారికి సంఘమునకు మండలి తరుపున కృతజ్ఞత తెలుపుచున్నారు.

కే. ఆర్. పోలయ్య
కార్యదర్శి.

నైజాము స్టేటు రైల్వే

హైదరాబాదు బి. జి. [నాంపల్లి] రైల్వేస్టేషనులో మొదటి, రెండవ తరగతి ప్రయాణీకుల విశ్రాంతిగదులు ౧౯-౯-౩౬ ప్రారంభమునుండి ఆధునిక సదుపాయములతో చేయబడునని రైల్వే అధికారులు తెలుపుచున్నారు.

ఖాన్గీ మోటర్ల సంఘము

పునరుద్ధరణము

హైదరాబాదు మెహరు ౧౫:— మొన్న టిరోజు రాత్రి ౫౦. ౧-౩౦ సమయమున అఘలుగంజ్ లో ఖాన్గీమోటర్ల యజమానుల సంఘ సమావేశమాయెను. ఈసమావేశములో హైదరాబాదు, సికింద్రాబాదు మరియు జిల్లాలనుండి మొత్తము ౧౦౦-౧౫౦ మంది యజమానులు పాల్గొనిరి. మోటర్ల ప్రస్తుత విధానములలో సవరణలు చేయుట, వలయు హక్కులను పొందించుట ఈ సమావేశముయొక్క అభిప్రాయమైయుండెను.

ప్రప్రథమమున గుల్బర్గా మోటరు సర్వీసు మేనేజరగు మౌల్వి ఖాసింఖాన్ గారు సమావేశాభిప్రాయమును తెలుపుచు, హైదరాబాదు స్థానిక న్యాయవాదులగు మౌల్వి ముర్తజా అహమదు అన్సారిగారిని అధ్యక్షపీఠము నలంకరించుటకు కోరుకొనిరి. అనంతరము సికింద్రాబాదు-హైదరాబాదు సర్వీసు యజమాని అగు దోసాభాయిగారు మొదలగువారు బలపరచిరి.

తర్వాత ఈదిగువ ప్రకారము కార్యనిర్వాహకుల నెన్నుకొనిరి.

౧ దోసాభాయిగారు అధ్యక్షుడు, ౨ సికింద్రాబాదు — హైదరాబాదు సర్వీసు యజమానియగు మౌల్వి ఖాద్రీమహ్మదుఖాం గారు కార్యదర్శి, ౩ హైదరాబాదు- సికింద్రాబాదు సర్వీసు యజమానియగు శ్రీయుత నృసింహారావు కోశాధిపతులు. వీరుగాక యింకా ౫౦ మంది సభ్యుల ఏర్పాట్లు గావించిరి. తర్వాత అధ్యక్షులవారికి కృతజ్ఞతలొసర్పి సభముగించిరి.

హైదరాబాదు ఆయుర్వేద వైద్య సంఘము

సాధారణ పదునారవసమావేశము

౨౧-౮-౩౬ వ తేదీని సంఘాధ్యక్షులగు శ్రీమాన్ డా. శివవల్లభ కవిరాజ గారి యధ్యక్షతను సంఘముయొక్క పదునారవ సాధారణ సమావేశము జరిగినది. ప్రార్థనానంతరము ప్రధమమున పండితరంగారావుగారు "ద్రవ్యగుణము" అను విషయమును గురించియు వానిఆయుర్వేదమతముల ప్రకారము ఉపన్యసించిరి. తరువాత పై విషయమునుగురించియే వివరించుచు "ఆయుర్వేదవిశారద" శే. సుబ్రహ్మణ్యశాస్త్రి ఎ. "ఆర్. ఎ వి. గారు" ద్రవ్యముల తర్క, ఆయుర్వేదశాస్త్రములయందెట్లు నిరూపించిరో మొదలైనవిషయములను ద్రవ్యభేదములను సప్రమాణముగ నుపన్యసించిరి. అనంతరము శ్రీమాన్ పి. వి. వరదాచార్య వైద్యభాస్కరగారు "తులసి" యొక్క ప్రాశస్త్యమునుగురించియు దానిగుణకర్మలను గురించియు వివరించి తమకనుభవమందున్న రెండుమూడు ఔషధయోగముల ను [తులసి] వివరించిరి. అంత్యమున పైయుపన్యాసముల భావములను వ్యక్తపరచుచు, హిందీలో కార్యదర్శిగారు మాట్లాడిరి. వందనములతో సభముగిసెను.

ఇట్లు
డా. ఆచార్య [ప్రచురణకాధికారి]

మితపాన సంఘసమావేశము

హైదరాబాదు మితపాన సంఘ సాధారణసమావేశము తత్సంఘ సభామందిరము (షాహీగంజు, హైదరాబాద్) న ౧౫ అగస్టు (౧౧ మెహరు) మంగళవారము నాడయ్యెను. ఈక్రిందిసభ్యులు హాజరైరి.

౧. నవాబ్ నిజామత్ జంగ్ బహద్దరు (అధ్యక్షులు)
౨. రాజాబహద్దరు వెంకటరామారెడ్డి ఓ.బి.ఇ.
౩. శ్రీయుత పి. సి. పాల్ ఓ. బి. ఇ.
౪. దివాన్ బహద్దర్ ఎస్. అరవముత్తయ్యంగారు యం. ఎ. ఇ.

స్థానిక సంస్థలకు చెక్కిటికి ప్రత్యేకముగా ఆహ్వానములంపబడగా సంస్థ రెండిటినుండికంటె చెక్కుడు ఐచ్ఛిక సేవకులు హాజరైరి. నవాబుగారు హాజరైన ఐచ్ఛిక సేవకులకు తామొనరింపవలసిన సహకార మేయేపనులయందో తెలిపిరి. ఒక్కొక్కదళమున కొక్క ప్రత్యేక కార్యము, ఐచ్ఛిక సేవాదళ నిర్మాణవ్యాప్తికి వలసిన నియమములాలోచింపబడుచున్నది.

సభయందు ప్రత్యేక హక్కుల పెక్కుంటిని గనుబరుచు పటమును జూపిరి. అట్టివిస్తరముల ను తెలుపుటను నొకదానిని కమిటీవారి యుపయోగార్థము సిద్ధము చేయించుటకు నిర్ణయింపబడియె. ఆబ్కారి శాఖలో నమలులోనున్న నియమనిబంధనల ప్రతులసంపాదింప గలిగినటుల దివాన్ బహద్దురుగారు తెలియజేసిరి.

సహకారసంఘపరీక్షాఫలితములు

హైదరాబాదు సహకారసంఘ విద్యాశిక్షణ పరీక్షలో ఈక్రిందిఅభ్యర్థులు ఉత్తీర్ణులైరి.

వరంగలు రెండవతాలుక్దారు (శిక్షిత)అగు మౌల్వి జహీరుఅహమదు హెచ్.సి.హెచ్.గారు, కడపటు తాలుకా తహశీలుదారుఅగు శ్రీయుత వాసుదేవరావుగారు, ఔరంగాబాదు రెండవతాలుక్దారుఅగు మౌల్విమీరా అలీముఅలీఖాన్ హెచ్.సి.హెచ్.గారు, సిరిపురము తహశీల్దారుఅగు మౌల్వి [illegible] గారు, సులానాబాదు తహశీల్దారుఅగు మౌల్విమహమ్మదు ఇనాయతు హొసేన్ ఖాన్ గారు, పాల్వంచ తహశీల్దారుఅగు నిజాముద్దీన్ గారు, భోకర్దన్, తహశీల్దారుఅగు మౌల్వి హఫీజుల్లాఖాన్ గారు.

(౯ వ పేజీ తరువాయి)

వైస్రాయి గారు ఆయాసంస్థానములలో గవర్నరు జనరలుయొక్క ప్రతినిధులుగ నియోగింపబడిన ఏజంటులయొక్కయు ఇతర రాజకీయాధికారులయొక్కయు ప్రత్యేకానుభవమువలని లాభముహాని యిప్పుడు పంపుచున్న రాయబారులకు [illegible] ముఖ్యమని తలచుచున్నారు. అందులకే సంస్థానాధిపతులతోను మంత్రులతోను జరుగుచర్చలలో అట్టి స్థానికాధికారులను ఉండవలెననికోరుచున్నారు.

ఇంతకు సంస్థానముల ప్రతినిధులతోటి సాధ్యమైనంత వేగముగ పరిపూర్తి యగుటకై ముందుగాని ఆయాసంస్థానములలో గవర్నరు జనరలు ప్రతినిధులును తదితర రాజకీయాధికారులును, సంస్థానాధిపతులకు ముఖ్యవిషయముల నన్నిటిని విశదపరచి వారలను ప్రత్యేక ప్రతినిధులతో చర్చకు సిద్ధముగనుండవలెననిరి. ఇట్టి ప్రాథమిక సంభాషణలలో సంశయాస్పదములును క్లిష్టములునగువిషయములను వేరుచేసి ప్రత్యేక ప్రతినిధులతో చర్చలకు సిద్ధముగనుంచవలెను.

ఇంతకును తెలియవలసినదేమనగా వైస్రాయిగారు వాదింపదలచుచున్న దేమనగా, ఆకోలు కొన్ని సంస్థానములలో విశ్వాసము లేనివారలు సంస్థానాధిపతులు తగినంతమంది చేరేవరకు [illegible] కొన్ని [illegible] ఏర్పడియెనో చూపు [illegible] రాష్ట్రీయ స్వపరిపాలనము [illegible] రాగలదని అనిపించుటయే.

న్యాయస్థానములు

దొంగతనముల నేరము

(ఔరంగాబాదు న్యాయస్థానములో)

ఔరంగాబాదు న్యాయస్థానోద్యోగులగు ముసాఖాన్ మరియు అబ్దుల్ రషీదు అనువారలపై దొంగసంతకములు చేయు నేరముక్రింద అభియోగములు తేబడెను. కాని వాటిలో కొన్ని అభియోగములమినహాయించి రెండు అభియోగములలో మాత్రము ౨౭ షహరేవరు ౧౩౪౫ ఫ. రోజు ముసాఖానుకు నాలుగునెలల ఖైదు, అబ్దుల్ రషీదుకు రెండు అభియోగములలో ఒక్కొక్కదానికి ఒకసంవత్సరము ఖైదు శిక్ష విధించిరి.

దొంగిసొత్తుకొన్న నేరము

(గుల్బర్గా న్యాయస్థానములో)

ఎవరో ఒకమనుష్యుడు దొంగతనముగా కొన్ని వెండివస్తువులు సుమారు ౫౦ తులములుగలది దొంగసొత్తని తెలిసికూడా రు. ౧౨ అలో కొనెనని పోలీసువారు నైజాంశిక్షాస్మృతి (తాజీరాతు ఆసీఫా) ౩౪౪ దఫాప్రకారము హీరాచంద్రరావు సాహుకారును స్వాధీనపరచుకొని, న్యాయాధికారిఆజ్ఞప్రకారము రిమాండులో ఉంచిరి. ఈవార్త పైన్యాయస్థానమునకు వ్రాసియున్నందున యింకా విచారణ చేయబడలేదు.

విగ్రహమును పెళ్లగించిన నేరము

[అత్రాఫ్ బల్దా న్యాయస్థానములో]

హైదరాబాదు ౧౪ మెహరు

నేటికి మూడువందల సంవత్సరములకు పూర్వము ఉప్పలుఅను గ్రామములో నొకదొమ్మిది వ్యాపారము చేయుచుండెడిది. అది మరణించిన తర్వాత హిందువులు స్మారకచిహ్నముగా ఆ మీనాపము ౧౨ చదరపు అడుగులుగల నొకరాతిపై ప్రతిమచెక్కించి ఉంచిరి.

ఒకవారము క్రిందట [illegible] కొందరు అస్పృశ్యులు ప్రతిమను తమకిమ్మని గ్రామాధికారినికోరిరి. కాని వారు నిరాకరించిరి. ప్రతిరోజు పటేలుగారికి అనుగుణముగా ఉన్నారు. చాలాకాలమునుండి ఈప్రతిమకు పూజజరుగుటలేదు. మేము పూజచేసెదమని పటేలును ప్రోత్సాహపరచి అందుకు ఇచ్చుటకూడా సంసిద్ధులైరి. కాని పటేలుగారు అంగీకరించలేదు. చివరకు ౯ని ౧౪ మెహరు ౧౩౪౫ఫ. రాత్రి ౯గం. అసమయమున అస్పృశ్యులు ఉప్పలుగ్రామమునకుచేరి ప్రతిమను పెళ్లి రాత్రి ౩—౪ గంటల వరకు ఉస్మానుసాహెబ్ సమీపములోనున్న రాజేశ్వరమందిరమునకు తీసుకవచ్చిరి. కాని ప్రతిమ రాజేశ్వరమందిరము పెద్దగేటులో పట్టనందున బయటనే వుంచిరి. ఈవార్త ఉదయము పోలీసువారలకు తెలియగానే పంచులఎదుట పంచనామాచేసిరి. పరిశోధనలో ఒక పర్యాయము నట్టి యింకొకపర్యాయము అస్పృశ్యులు [illegible] మొత్తము ౧౩ మందిని పోలీసువారి స్వాధీనమున కొప్పగించిరి. ఇకపోలీసువారు పరిశోధనచాలించిరి. ఈఅభియోగము అత్రాఫ్బల్దా న్యాయస్థానములో విచారణ జరుగునటుల తెలియుచున్నది.

చీమపుట్టలో మనుష్యులు

కాన్పూరను

కాన్పూరులో చెదల కట్టెపుట్టలు ౩౦ అడుగుల ఎత్తు కలిగియున్నవి. చూచుటకు కోటవలె నుండును. [illegible] ఎనిమిదెకరము పట్టిలో ఒకపుట్టలో చాలాసంవత్సరములక్రింద నొకబ్యాంకుస్థాపించి ఇప్పటికి దానిలోనే కార్యాలయము పనిచేయుచున్నది. ఇక్కడిప్రజలు చెదలపుట్టలలో [illegible] పురము [illegible].

ఫౌజ్దారి జాబితా

౩౩౬ దఫా సవరణ

నేరస్థులు మురాఫా చేసికొను విషయము

ఫౌజ్దారి జాబితాలోని ౩౩౬ దఫాలోని "అలీఫు"లో నున్న నిబంధనకు బదులు ఈదిగువవిధముగ "అలీఫు" లో నియమించుకొనవలెను:_

(అలీఫు). హైదరాబాదునగర ఫౌజ్దారి మొదటి న్యాయాధికారి ఎవనినైన నిందితుడని నిర్ధారణచేసి శిక్షవిధించినను, లేక ఇదే న్యాయస్థానము రెండవ న్యాయాధికారి తనహక్కుమించినశిక్షను విధించినను నేరస్థుడు హైకోర్టులో అప్పీలు చేసుకొనవచ్చును.

వేరే న్యాయస్థానముయొక్క రెండవ న్యాయాధికారి తనహక్కుకు మించిన శిక్ష విధించిన, నేరస్థుడు మొదటి న్యాయాధికారివద్ద అప్పీలు చేసుకొనవచ్చును.

పార్సీలకుకూడా తీర్థయాత్రల సౌకర్యములు

పుణ్యతీర్థములకు వెళ్లు మహమ్మదీయులవలెనే పార్సీవారలకుకూడా ఆరునెలలజీతము ముందుగానే ఇచ్చి ఆరునెలలసెలవు ఇచ్చుటకు ప్రభువుగారు సర్కారుచే అనుజ్ఞనొసగిరి.

న్యాయవాద సంఘ మహాసభ

ఈసంవత్సరము వరంగల్లులో జరుగబోవు న్యాయవాదుల మహాసభకు మౌల్వీమునీరొద్దీన్ గారు అధ్యక్షులుగను, శ్రీయుత రామకోటేశ్వరరావు గారు కార్యదర్శులుగను నియమింపబడిరని తెలియుచున్నది.

సంస్థానాధిపతులకు వైస్రాయిగారిలేఖ

ఫెడరేషనులో చేరువిషయమున సలహాచెప్ప వైస్రాయి ప్రతినిధులు

నిజాం రాష్ట్రమునకు లోథియన్

సిమ్లా: ఆగస్టు ౨౭

ఇటీవల వైస్రాయి లిన్లిత్ గో గారు కాశీసంస్థాన ప్రభువొసంగిన విందుసందర్భమున జవాబిచ్చుచు రాష్ట్రీయ స్వపరిపాలన ప్రారంభమునకును ఫెడరలువిధానము అవతరణమునకు మధ్యకాలము దీర్ఘమైనదిగ నుండవలెనని చెప్పియుండిరిగదా. అవసరానుసారము వారిపుడు రాష్ట్రీయ స్వపరిపాలన ప్రారంభమైనతర్వాత శీఘ్రముగనే ఫెడరేషను స్థాపనచేయ వీలగుటకు తాముసుకొనియున్న పద్ధతిని అవలంబించుటకు కొన్ని నిర్ణయములను చేసికొనినారు.

వైస్రాయిగారు కాతోపులు మరియు అంతకంటెహెచ్చించిన గౌరవముగల్గి; తమ సంస్థానములను పరిపాలించు అధికారముగల సంస్థానాధిపతులందరికిని తమపద్ధతియొక్క వివరములు వచ్చునటని తెలియపరచు ఒక లేఖనుసోమవారము వ్రాసిరి. మరియు సంస్థానములు ఫెడరేషనులో చేరుటయా లేక [illegible] త్వరలో ఏదో [illegible] నిర్ణయమునకు రాగల్గునట్లు చేయుటకై, వైస్రాయిగారు స్వయముగా కొన్ని సలహాలు [illegible]. ప్రత్యేక ప్రతినిధులను [illegible] సంస్థానాధి[illegible] తెలియజే[illegible] తీర్మానించిరి. [illegible] వైస్రాయిగారు [illegible] పశ్చిమభారత సంస్థానముల గవర్నరు [illegible] ప్రతినిధియగు సర్ [illegible], ఇండియా ప్రభుత్వ రాజకీయ [illegible] కార్యదర్శియగు ఏ. సి. లోథియన్, మొన్న మొన్నటివరకును ఇండియా ప్రభుత్వ రాజకీయశాఖయొక్క సంయుక్త కార్యదర్శియై ఇపుడు జయపూరుసంస్థానములో రెవిన్యూ మెంబరుగనున్న యఫ్. వి. వైలీ—— వీరలు నియమించిరి. వీరలలో ప్రతియొకరును కొన్ని సంస్థానములకుపోయి ఆసంస్థాన ప్రభువులతోను, మంత్రులతోను క్లిష్టములును, సందేహాస్పదములునగు విషయములనుగూర్చి మాట్లాడుదురు. ఈచెప్పబడిన అధికారులందరును రాజకీయ ఆఫీసులలో (ఇంతకుముందు ఇండియా ప్రభుత్వ) రాజకీయశాఖలో పనిచేసి అనేక సంస్థానములను ఎరిగినవారు. అక్టోబరు మొదటివారమునుండి తమప్రయాణములను ప్రారంభింతురు. అప్పటికి బహుశా మొదటిముసాయిదాను పరిశీలించుటకు కూడ బరోడాకును, రాజకోటకునుపోయి అక్కడ ప్రధమములో తేల్చవలసిన అంశములన్నిటిని పరిష్కరింతురు. తర్వాత ఒక్కొక్కరును తమకు ప్రత్యేకముగ అప్పగించబడినపథములను చూచుట కారంభింతురు.

ఈప్రకారముగ ఈముగురు రాయబారులును తమసంచారములను వచ్చేసంవత్సర ప్రారంభములోగా ముగించగలరు. సాధ్యమైనంతవరకు సంచారములు ముగియులోపలనే సంస్థానాధిపతులు తమ అభిప్రాయములను తమకు తెలియబరచవలసినదిగ వైస్రాయిగారు తాము స్వయముగా సంస్థానాధిపతులకువ్రాసిన జాబులో కోరినట్లు తెలియుచున్నది.

పోయిన జూలై నెలలో ఢిల్లీలో వైస్రాయిగారు కౌన్సిలులో ఉపన్యసించుచు, "ఈప్రకారమైన దీర్ఘకాలము గడచునదిగ ఉండరాదు." మరియు అదేఉపన్యాసములో, సంస్థానాధిపతులు ఫెడరేషనులో చేరుటయో, చేరకుండుటయో నిర్ణయము చేసికొనుట వారలకే చాలముఖ్యమని వైస్రాయిగారు సంపూర్ణముగ తెలిసికొన్నట్లు చెప్పబడెను. సంస్థానాధిపతులకు ఏమైనసంశయములుగాని, అనుమానములుగాని లేనిపోని భయములుగాని ఉన్నచో వాటిని తొలగించుట కష్టముకాదని తమకు గట్టినమ్మకముగలదని వైస్రాయిగారు చెప్పిరి. అట్లుతొలగించుటకై కొన్నిమార్గములను తాము ఆలోచించుచున్నట్లును వారు తెలిపిరి.

ఆమార్గమేదో యిపుడు విస్పష్టముగ తెలియుచున్నది. మార్గము విస్తరముగ వైస్రాయిగారు ౧౯ అంతకంటె ఎక్కువ తోపుల గౌరవముగల్గి తమసంస్థానములకు ప్రభువులనిపించుకొను సంస్థానాధిపతులకు పంపినలేఖలో వర్ణించబడినట్లు తెలియుచున్నది.

ఫెడరేషనులో చేరుటకుసంస్థానాధిపతులు సంతకము చేయవలసిన పత్రము "ఇన్స్ట్రుమెంట్ ఆఫ్ ఆక్సెషన్" అనునది సంస్థానాధిపతులకు పంపబడుటయేగాక, పత్రికలలోకూడ ప్రకటించబడియుండెనుగదా! అపత్రములో షెడ్యూలు వివరములు కూడనున్నవి. అందులో మొదటి షెడ్యూలులో ఏపరిపాలనావిషయములలో ఫెడరలు ప్రభుత్వపు శాసనసభ సంస్థానములకువర్తించునట్లు శాసనములు చేయుటకు సంస్థానాధిపతులంగీకరించియున్నారో అట్టి విషయములును, ఏఏవిషయములలో ఫెడరేషను శాసనసభవారికి అధికారము లేదో అట్టివియు విడివిడిగ పేర్కొనబడినవి. ఇక చిత్తుపడినంబడిన పత్రము విషయములో, ఒకవేళ ఏమైనను ఆక్షేపణలున్నను, చాలకొద్దిగానుండునని వైస్రాయిగారు తమ అభిప్రాయమును తెలియజరచియున్నారు. షెడ్యూలు విషయములోమాత్రము విడివిడిగా ఏసంస్థానమునకు తగిన సంస్థానమునుగాని చిక్కులతోనిండిన వని తలచువిషయములును, ప్రత్యేకముగ వారల విడిఅభిప్రాయములు తెలిపికొనదగిన విషయములును ఉండవచ్చునని వైస్రాయిగారు తమలేఖలో వ్రాసినటుల తెలియుచున్నది. ఫెడరేషనులో చేరువిషయమున నిర్ణయించుకొనుట తమసంశయములు తొలగిన తమ సంస్థానములు ఉండనని తమ విధమును సంస్థానాధిపతులు సహాయముగతెలుపుట చాలముఖ్యమని వైస్రాయిగారు నొక్కిచెప్పిరి. మరియు ౧౯౩౫వ సం॥పు ఇండియాపరిపాలన శాసనమును నిర్మించుటకు పూర్వము ఏఏవిషయములనుగురించి చర్చలుజరిగెనో ఆచర్చలును వైస్రాయిగారి సమక్షములో జరిగియుండినవి. ఆ అనుభవము నుబట్టిచూడగా, ఆచట్టమును తీర్పుచేసి మొదటప్రతి వ్రాయునప్పుడు సమక్షములో చూచియుండని ఎవరికిగాని కొన్నివిషయములను సరిగా తెలిసికొనుటలో కొన్నిచిక్కులుండవచ్చునను అంశమున్న, మరియు, ఎట్లయినను ఆశాసనములో సంస్థానములకు సంబంధించిన నిబంధనలయొక్క సరియైన ఉద్దేశ్యమేమో, వాటివల్ల ప్రయోజనము లేవో నిజముచెప్పగలవారియొద్ద తెలిసికొనుట చాలముఖ్యమనుసంశయము. రెండుఅంశములను వైస్రాయిగారికి సంశయించదగినవి కావని తెలినట్లు వారాలేఖలో వ్రాసినారు. సంస్థానాధిపతులు ఫెడరేషనులో చేరువిషయమున నిర్ణయమునకువచ్చుటకు ఈకష్టములు ఆటంకములను కల్పించునవియే, వాటినితొలగించి సంస్థానాధిపతులకు తోడ్పడగలందులకై వైస్రాయిగారు ప్రత్యేకముగ రాయబారులను పంపుచున్నారు.

హైదరాబాదుకు లోథియన్

సర్ లాటిమర్ గారు పశ్చిమ భారతసంస్థానముల గవర్నర్ జనరల్ ఏజెంటుపనిలో మరల చేరుదురు. వారి అధికారస్థానమునకు సంబంధించిన సామాన్యపుపనులను జరుపుచుండుటలో వారికి సహాయులుగ నుండుటకై ఒక డిప్యూటీ ఏజంటు నియోగించబడును. లాటిమర్ గారు పశ్చిమ భారత సంస్థానముల ఏజన్సీకి సంబంధించిన సంస్థానములను, జరోడా మరియు దక్కన్ మరియు గుజరాతు ఏజన్సీలకు సంబంధించినవాటిని చూచిరాగలరు. లోథియను గారు హైదరాబాదు, తిరువాన్కూరు, కొచ్చిను, మైసూరు, మధ్యరాష్ట్రీయ ఏజన్సీకిని పూర్వప్రాంతము ఏజన్సీకిని సంబంధించిన సంస్థానములను—వీటినిచూచి వత్తురు. వైలీగారు రాజపుత్రస్థాన ఏజన్సీని, పంజాబు సంస్థానములను, కాశ్మీరమును చూచివత్తురు. వీరలు సంస్థానాధిపతులతో చర్చించువిషయములకు సంబంధించిన సమస్యలతో మందిచెప్పియు కలిగినట్టి సంస్కరణ కార్యాలయము, కేంద్ర ధూమ్యాదాయసంఘము —— వీటియొక్క ఆఫీసు అధికారులు ప్రత్యేక రాయబారులకు సహాయము చేయుటకై నియోగించబడుదురు. సంస్థానములతో జరుగుచర్చలలో తేమ, ఆయా దుకాణాల అధికారములకులోబడి యున్న ఏ అంశమువిషయములోగాని అవసరమైనచో చెప్పుటకు సదా వారలసాన్నిధ్యమునుండగలరు.

[౧౦ వ పేజీ చూడుడు]

పాఠకుల కపూర్వావకాశము　　　　మంచి బహుమానములు

సువర్ణ తంతువులు

మున్నందు గొప్ప గొక్కు బహుమానము లేర్పరుపబడును

మొదటి బహుమానము గోల్కొండ పత్రిక రెండు సంవత్సరములు ఉచితము

ఒక తప్పుమాత్రమున కొకయేటి పత్రిక ఉచితము

నియమములు, నిబంధనలు

౧. ఈసువర్ణతంతుచతురమున కొక్కొక్కదానితోబాటు రెండణాల తపాలబిళ్లలు [నా పావాణాలవి] ప్రవేశ రుసుము చెల్లించవలయును ప్రతులను చతురముచుట్టునుండు గీతలవెంట కత్తిరించిపంపవలయును. ఒక్కొక్కప్రవేశమునెన్ని చతురములనైనను పైలెక్కప్రకారము పంపవచ్చును

౨ చతురమున ఖాళీగా విడువబడిన గడులలో కలముతో విడియక్షరములు పూరింపవలయును

3 గోల్కొండపత్రికలోని చతురములపై పూరింపబడిన ప్రతులే యంగీకరింపబడును

౪ ఎడిటరు స్వాధీనమున ముద్రవేయబడి ఏర్పరుపబడిన చతురములోని యక్షరములతో సరిగా పూరించినవారలకు మొదటి బహుమతు లిత్తుము. పూర్ణశుద్ధ పతి లేనిచో తరువాతివారల కొబహుమతి పంచిపెట్టుదుము. ఒకెబహుమానమున కొకరికంటె యెక్కువమంది యయిన వారలకది సమానముగ పంచిపెట్టబడును

౫. చతురమున తుడుపులు, కొట్టివేతలుండినపనికిరావు ఒకచతురమునింపక వదలినప్రతి నిరాకరింపబడును.

౬. ప్రతిక్రింద మీపూర్తిపేరు, విలాసమును విడివిడి యక్షరములలో వ్రాయుడు. ప్రతుల పంపు కవరు [లిఫాఫ] వెనుకవైపు మీ పేరును మీరంపిన ప్రతులసంఖ్యయు వడుగుభాగమున వ్రాయుడు

౭ టపాలోపమున మాకుచేరని కవర్లనుగూర్చిన బాధ్యత మాకులేదు. కవరులపై ఒరుపుకు తగినబిళ్లలు లేకగాని, చతురములతోపటిపోయిన ప్రవేశరుసుములేకగాని యంపినప్రతులు యంగీకరింపబడవు.

౮ ఈపోటికి సంబంధించిన ప్రతివిషయమునను ఎడిటరుగారి తీర్మానము నిర్వివాదము ప్రవేశపుటీ నిర్బంధము నంగీకరించినటుల గ్రహింపబడును

౯. ఈపోటీ ౨౫-౯-౩౬ నాటితో ముగియును ఎడిటరుగారి దగ్గరయున్న ప్రతిగోల్కొండలో ౨-౧౦-౩౬ నాడు ప్రకటింపబడును

చతురములోని గడులనింపుటకొఱకై ప్రాథమికులకీ యుదాహరణము వ్రాయపడునని తలంపబడినది

నిలువు ౧ "పెక్కుండ్లలో ప్రాయికముగ నివియుండును"

చతురమున నింపవలసిన గదియొకటి (గో,లు మధ్యది). అర్ధము గోడలు లేక గోలుగా వచ్చును గోడలులేనియిండ్లుండదుగుటచే గోలని నిర్ణయమగును గాన కావున ఖాళీయున్న గదిలో ల వ్రాయుము

అడ్డము. ౬. దీని యావేశమున గొన్నిహత్యలు గావింపబడిరి మతము లేక మదము అనురెండు శబ్దములును సరిపోయినటుల గాన్పించును మతావేశమున జరిగినహత్యలు కొలదిగమాత్రమేగలవు కాని మదమెప్పుడును జరిగినట్టిహత్యలకు పెక్కింటికి కారణమని యెఱుంగవచ్చును మతావేశమును మదములోనిదే కావున మదమని నిర్ణయము ఖాళీయున్నగదిలో ద వ్రాయుము.

తక్కినగడు లిటులనే పూరించుము.

1గో	ల	కొం	2డ	■	3	స	4ము	■	5అ
	■	■	6మ		ము	■	7	8తు	
9లు	10	స		■	లు	■	11గు		గు
■	12న		క	13	■	14	■	15	లు
16వ		వ		లు	■	17ద్దు		లు	■
	■	■	■	18	19	లు	■	■	20
21క		22లు	■	లు		■	23	న్న	న
■	■		24	■	25అ		ము	■	
26	డి	×	న్న	27	■	28కా		ర	ము
ల	■	29	ము	లు	■	30జ		ము	■

ఎడిటరుగారితీర్మానమునునిర్వివాదముగ నంగీకరించుచున్నాను

పూర్తి పేరు

గ్రామము　　　　పోస్టు

తాలూకా

1గో	ల	కొం	2డ	■	3	స	4ము	■	5అ
	■	■	6మ		ము	■	7	8తు	
9లు	10	స		■	లు	■	11గు		గు
■	12న		క	13	■	14	■	15	లు
16వ		వ		లు	■	17ద్దు		లు	■
	■	■	■	18	19	లు	■	■	20
21క		22లు	■	లు		■	23	న్న	న
■	■		24	■	25అ		ము	■	
26	డి	×	న్న	27	■	28కా		ర	ము
ల	■	29	ము	లు	■	30జ		ము	■

ఎడిటరుగారితీర్మానమునునిర్వివాదముగనంగీకరించుచున్నాను

పూర్తి పేరు

గ్రామము　　　　పోస్టు

తాలూకా

సూచనలు

నిలువు (పడుగు)

1. పెక్కుండ్లలోనివి ప్రాయికముగ నుండును.
2. వాద్యవిశేషము.
3. భేదయినను మిక్కిలి హితము
4. వెందుదానిలో గొందరికి నూకరియాడదు
5 వదలిన పినిజాడ ప్రాయికముగ గనుపించదు
6 ముక్కు
10. దుఃఖించు
13. కఠినమయిన పలుకులు వినికరి బాధించును.
14. ప్రణయదంపతులు తమదానిలో గాలగును ప్రాయికముగ విస్మరింతురు.
16. మైత్రినిదైన విశ్రమింప మనపగును.
19. ఈ "అమీరు" క్రిందయి వాడు
20. కొందరికది యన్నింటికంటెను దీపి.
22. ఒకరికిబెట్టకు, తాను సుఖముగ తినదు.
24. అసల పేరిగలిపి తొడదు.
26. కొమ్మలుగల యది తరుచు భయాశ్చర్యములగలిగించును.
27. దీనిచెత్తిగినవారు కష్టములనుండి ప్రాయికముగ దప్పించుకొనవచ్చును.

అడ్డము (పేక)

1. ఆంధ్రదేశములో నిది మొదటి ద్వైవారపత్రిక
2 వంచకులు దీనిని ప్రాయికముగ చేతులతో ఉపకరింపరు
6. దీని యావేశమున పెక్కుహత్యలు గావింపబడిరి.
7. పండితునికిదగిన "———" కలుగుభాగ్యము దు
9 కలిసిన వనుపలు,
11. ఒకదిమును గడ్డి.
12 ఇది స్వర్గముగాదు.
15 కన్ను——
16 ———కచటతపలు.
17. ఈ "ముద్దులు" పంపకింపదగినవి,
18. నల్లనివి పావనవయినను, స్త్రీకందము.
21. ఒండికి రెండయిన నుండును.
23. మర్యాద
25. అవసరము లేనిది చూపునకు హానికలిగించును.
26. ఆచారవంతులీట్టలను దరుచుకట్టెదరు.
28. పేదవారయినను కొందఱికిది పెంపరు.
29. విద్యుత్తునకయినను, కయ్యమునకయినను వీరలు గావలయు.
30. తప్పపంచమున విది యొకండు

శ్రీజాఉ సమాధానములను "ఎడిటరు గోలకొండ పత్రిక..." [illegible]

స్వతంత్రము— — పొందుట కు

INDEPENDENCE

ఉద్యోగపు దాస్యమునుండియు, నిరుద్యోగపు విచారమునుండియు, స్వతంత్రత పొందుటకు

స్టార్ ఏజన్సీ తీసికొనుడు

1, జీతము లేక మంచికమీషను
2, పరంపర నేకనము
3, ప్రావిడెంటు ఫండు లాభములు
4 శాశ్వతోద్యోగము
5, అందరికి ఉపయోగపడు పద్ధతులు
6, మీ జయమునకు కావలసిన అవసరము

మీ విజయము స్థిరము

విలసనగా:—మా పట్టాలు రద్దుకానేరవు.
అశక్తత లాభములు ప్రతి పట్టాకును గలవు.
స్వల్పసొమ్ము హెచ్చుగ చెల్లించిన, ఆకస్మిక ప్రమాదముల నలుగు లాభములుగలవు.
మానిశ్చలత్వము నిస్సందేహము.
పాలిసీలు హాలినా కొముగో నిర్వహింపబడును.

వివరములకు వ్రాయుడు:—

ది స్టార్ ఆఫ్ ఇండియా ఏ. & జీ.

ఆష్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్

(మదరాసు)

బ్రాంచి: హనుమకొండ

వీ. యస్. శాస్త్రి,
నిజాంరాష్ట్రమునకు
స్పెషల్ ఆర్గనైజర్

ఈ అంకెలను చూచిన నిజము తెలియును

మొత్తము చేసినవ్యాపారము
రూ ౧౦౦ ౦౦ ౦౦౦ లకు మించినది
ఇంతవరకు చెల్లించిన క్లెయిములు
రూ ౧౪౦౦ ౦౦౦ ,,
మొత్తము ఆస్తి
రూ ౧౧౦౦ ౦౦౦ ,,
మొత్తము నిధులు
రూ ౮౦౦ ౦౦౦ ,,
కిస్తీలవల్ల వచ్చిన
ఆదాయము ౪౦౦ ౦౦౦ ,,

నెలకి రూ౧౨౦ జీతముపై ఇన్స్పెక్టర్లు కావలెను.

చీఫ్ ఏజంట్లు
పీనిక్స్ అష్యూరెన్సు కంపెనీ లిమిటెడ్, బ్రాంచి
కె. ఇ యం. ఆస్పత్రికెదురుగా సికింద్రాబాదు [దక్కన్]

తంతి అడ్రసు "సంఘోయి" స్థాపితము ౧౮౧౫

జీ. రఘునాథ్‌మల్, బ్యాంకర్

బ్రాంచీలు:—హెడ్ ఆఫీసు: చాదర్ ఘాటు టెలిఫోన్ నెం. ౨౮
పత్తర్ ఘట్టి ,, ,, ౨౦౫
సికింద్రాబాదు ,, ,, ౭౧౧

ఏజంట్లు. మెసర్సు—థామస్ కుక్ అండ్ సన్సు ఇన్కార్పొరేటెడ్.
అమెరికన్ యక్స్ప్రెస్ కంపెనీలకు కరెస్పాండెట్సు, ఏజంట్లు.

ఏజన్సీలు:—లండన్, న్యూయార్కు, బొంబాయి, కలకత్తా, మద్రాసు, ఢిల్లీ, ఆగ్రా, లక్నో అలీఘడ్, అలహాబాదు, కౌన్పూరు, కరాచి, సూరత్, పూనా, అహమదాబాదు బనారస్, బెంగుళూరు మొదలగునవి.

ఓడదారి:—ప్రపంచమున ప్రతిచోట సముద్రసంచారమునకై "స్థలము బుక్" చేయబడును.ఇందుకు టికెటు మొదలగునవి కూడ యిక్కడినుంచి సప్లై చేయబడును.

ఆకాశవిమాన సర్వీస్:—యూరప్, హిందూస్థానం సంచారము టికెటు పార్సల్ మొదలగువాటికికూడ వ్యవస్థ చేయబడును.

ప్రామిసరినోట్లు:—బ్రిటిషు గవర్నమెంటు, మైసూరు గవర్నమెంటు, నిజాం గవర్నమెంటు యొక్క ప్రామిసరినోట్ల క్రయవిక్రయము చేయబడును.

షేర్ హోల్డర్లయొక్క మారకం, మరియు అన్నివిధములగు బ్యాంకులయొక్క పనిపాటలయందు లాభకరమైన సలహా యివ్వబడును.

బంగారునగలు తక్కువవడ్డీకి గిర్వియుంచబడును. వివరములు జాబులు వ్రాసిగాని, స్వయముగవచ్చిగాని తెలిసికొనవచ్చును.

మీ శిరోజములను వృద్ధిచేయుటకు

కామినియా ఆయిల్ (రిజిస్టర్డు)

ఇదితప్పక జుట్టులను బాగు చేయును. వెంట్రుకలు రాలిపోవుటను, అకాలమున నెరయుటను తప్పక నిలుపును. చుండును మాన్పి తలచర్మమును శుభ్రపరిచి వెంట్రుకలను బాగుగ పెంచును. ఇంతేగాక దీని యొక్క సువాసన మనస్సునకు మిక్కిలి ఆహ్లాదమును కలిగించును. వెల సీసా 1 కి 1 రూపాయి. 3 సీసాలవెల రు. 2-10-0 ఖర్చులు ప్రత్యేకము. కోరినవారికి సాంపిల్ ఉచితము.

సువాసన ద్రవములలో రాజు

ఓటో దిల్ బహార్ (రిజిస్టర్డు)

ఇది సమ్మోహనము కలుగజేయు సువాసన నిచ్చునట్టి ప్రీతికరములగు కోమలకుసుమములనుండి తీయబడినది అందువలన ఒకచుక్క ఉద్యానవనమునందలి వేలకొలది అప్పుడే కోసిన పూలనుండి వచ్చు మనోల్లాసకరమైన సౌరభమును వెదజల్లును. పోస్టేజికొరకు 2అణాల పోస్టుబిళ్లలు పంపినచో సాంపిల్ ఉచితము.

¼ ఔన్సు సీసా 1 కి 1-4-0, ఒక డ్రాము సీసా 1 కి అణాలు 12. వి. పి. చార్జీలు ప్రత్యేకము.

సోల్ ఏజంట్లు:—

ది ఆంగ్లో ఇండియన్ డ్రగ్ & కెమికల్ కంపెని,

285, జుమ్మామసీదు. బొంబాయి

హానావా

ప్రసిద్ధమైన మడతలుపడని

సూటింగు బట్టలు

* ముడతలు పడకుండా వుంచేశక్తిగలది * నూలుబట్టలవలె ముతకపట్టవికారముగాక చాలకాలము వాడినను సొగసుగా, పరిశుభ్రముగా నుండును * తడిసిన ముడుచుకొని పోవుటగాని రంగు పోవుటగాని లేదు * సిల్కు లేక వున్ని బట్టలవలె ధరయెక్కువగలదిగాదు.

మద్రాసు మిల్సు ట్రేడింగు కంపెనీ జనరల్ స్టోర్సు సికింద్రాబాదు
షోరూములు:—మొహియుద్దీన్ బిల్డింగు, అబిదురోడ్డు, హైదరాబాదు-దక్కన్.

చిరకాలము క్రిందస్థాపింపబడిన హోమియోపతులు

మంచిగుణమిచ్చు, నమ్మకమగు, శ్రేష్ఠమైన హోమియోపతిక్ మరియు బయోకెమిక్ మందులకొరకును, ఆవిషయములకు సంబంధించిన లిటరేచరునకును మాకు వ్రాయుడు- చాలకాలము క్రిందటనే మా సంస్థ ఇట్టిమందులకు నమ్మకమైన గృహముగా అంగీకరించబడినది- సరళమైనదరలు, శ్రేష్ఠమైనసరకు సరఫరా, తృప్తికరమగు సేవ- ఒకపర్యాయము వాడినచూచిన, చిరకాలము క్రిందటనే మమ్ములనెరుగనందులకు విచారించెదరు- 1890లో స్థాపించబడినది-

ఖరీదులజాబితాయు, లిటరేచర్ దరఖాస్తుపంపినచో ఉచితము గా పంపబడును

రాయ్ అండ్ కంపెనీ, హోమియోపతిక్ కెమిస్టులు, డ్రగ్గిస్టులు,

బొంబాయి ప్రిన్సెసువీధి ౨

KARNIK'S AGUE MIXTURE

ప్రతి యింటిలో అవసరమైనది

కర్ణిక్ ఎగ్యుమిక్స్చర్

మలేరియాకు యిన్ఫ్లూయింజా వరుసజ్వరము, మొదలగు జ్వరములకు నిరపాయకరమైన గుణమిచ్చు ఔషధము, మరియు ముందుముందు అవి రాకుండ చేయును.

ఒక్కొక సీసా అణాల 12-0 3సీసాలు రు2-8-0 పోస్టుఖర్చుసహా.
అన్ని చోట్లను దొరుకును. ఏజన్సీపద్ధతులకు
ఏజన్సీ మరియు వ్యాపారపద్ధతులకు

కర్ణిక్ బ్రదర్సు గిర్గాం, బొంబాయి- ౪

తన మాతృభాషాజ్ఞానము లేని భారతీయుని ఏమనవలెను? అటువాని భారతీయుడని చెప్పదగునా?"

గోలకొండపత్రిక

GOLKONDA PATRIKA
HYDERABAD-DECCAN
The First Telugu Bi-Weekly in Andhra Desa and the only Telugu Newspaper for H.E.H. The Nizam's Dominions.

వర్తకులకు
నిజాంరాష్ట్రపు ఎనిమిది జిల్లాలలోని ఆంధ్రులలో మీవర్తకవృద్ధికి సాధనము! గోలకొండ పత్రికలో ప్రకటనము

Vol. 11. | Thursday 27—8—1936 | No. 32

దేశస్వాతంత్ర్యమునకై పోరాడుడు

స్వకులస్థుల లాభములను మాత్రమే చూచుకొనకుడు

ముసల్మానులకు అబ్దుల్ గఫ్ఫార్ ఖాన్‌గారి హితప్రబోధము

ఖాన్‌గారి సత్కారమునకై బొంబాయిలో గొప్పసభ

ఈవారములో ముగిసిన కాంగ్రెసు స్థాయి సంఘసభకును, కార్యకారిణీసంఘసభకును బొంబాయికి ఖాన్ అబ్దుల్ గఫ్ఫార్ ఖాన్‌గారు వచ్చియుండిరి. అక్కడ ఈ ఆగస్టు ౨౩ వ తేదినాడు వారి మహాసభలో సన్మానము చేయదలచి బొంబాయిరాష్ట్రపు కాంగ్రెసుకమిటీవారు గొప్పసభ నేర్పరచిరి. ఆసభ నాటిరాత్రి జరిగెను.

గఫార్ ఖాన్

పండిత జవహర్లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయి పటేలు, శ్రీమతి సరోజినినాయుడు, నారిమన్ గార్లు "సరిహద్దురాష్ట్రపు గాంధీ" యని కీర్తింపబడుటకు కాంగ్రెసువారిచే అనబడు ఖాన్ అబ్దుల్ గఫ్ఫార్ ఖానుగారు తమ ప్రజల కొరకై చేసిన ఆశ్చర్యకరమైన త్యాగమును, ఆ త్యాగముచే ఆప్రజలలో కలిగిన ప్రబోధమును చాల మెచ్చుకొనిరి.

"పశ్చిమోత్తర సరిహద్దురాష్ట్రము అభివృద్ధియందు వెనుకబడినదనియు, విద్యావిహీనమనియు జనులచే అనుకొనబడుచున్నను, పోయిన అసెంబ్లీలో సరిహద్దు పఠానులయొక్క నిజమైన ప్రకాశము వెల్లడైనది. అక్కడి విద్యావిహీనులగు పఠానులవలె భారతదేశములోని మరెవ్వరును గాంధిమహాత్ముడు బోధించిన దౌర్జన్యరాహిత్యమును జీర్ణించుకొని యుండలేదు." అని పండిత జవహర్లాలుగారు ఉపన్యసించిరి.

సర్దార్ వల్లభాయిగారు ఉపన్యసించుచు, అంతగొప్ప త్యాగమునకు ఈయదగిన గొప్పబహుమతి కాంగ్రెసు అధ్యక్షపీఠమే; కాని, గఫార్ ఖాన్‌గారు తాను యోధుడను మాత్రమేననియు, అట్లేయుండిన చాలుననియు చెప్పి ఆ సన్మానపీఠమును నిరాకరించిరనిరి.

ఈసరిహద్దురాష్ట్రపు గాంధిచే పఠానులు దౌర్జన్యదూరులుగ చేయబడినను, భారతీయ స్త్రీలు పఠానుల పేరెత్తినచో భయపడుట విచిత్రమని శ్రీమతి సరోజినినాయుడుగారు చెప్పిరి.

సుమారు ౨౦ సంఘములు ఈసన్మానసభలో పాల్గొనెను. వాటిఅన్నిటిపక్షమునను గఫార్ ఖాన్‌గారికి ప్రత్యేక ప్రత్యేకముగ పూలహారములు వేయబడెను.

గఫార్ ఖాన్‌గారు ఉపన్యసించుచు, ముసల్మానులందరును తమమతస్థుల లాభములకొరకు మాత్రమే పెనగులాడుచు అంతటితో నూరకుండరాదని, భారతదేశ స్వాతంత్ర్యముకొరకై పోరాడవలెనని ప్రబోధించిరి. సాంఘిక పరిష్కారము (కమ్యూనల్ అవార్డు అనబడునది) వలన ముసల్మానులకుగాని, హిందువులకుగాని నిజముగ లాభములేదనియు, అది ఇరువురిని చీలదీయుటకు పన్నినపన్నాగమనియు చెప్పిరి. గఫార్ ఖానుగారు అంతటితో నాగక, ముసల్మానులే మొదట భారతదేశ స్వాతంత్ర్యమును సంపాదించి ఇతరమతస్థులకు దానిని బహుమతిగ నిచ్చుట ధర్మమనిరి. తమ రాష్ట్రములో హిందూ ముసల్మాను భేదములేదు. కావున తమరాష్ట్రీయులకు సాంఘిక పరిష్కారమును గురించి విచారమేలేదు. యావత్తు భారతదేశములోని ముసల్మానులిట్లే తలచుచు భారతదేశ స్వాతంత్ర్య సంపాదనకొరకు బూనెదరుగాకయని ఖానుగారు ఆశించిరి.

"గాంధి: మన పరిసరములనుండియే మనము బాగుగ తెలుసుకొనజాలిన సృష్టిలోని యంశములనే మనము సేవింపగలము. మన యిరుగుపొరుగువారలగూర్చి యాలోచించుటతోడనే ప్రారంభింపవచ్చును. మన వాకిలి చిమ్మి, పరిశుభ్రము చేసికొని తృప్తిపడగూడదు. పొరుగువాకిలియు పరిశుభ్రముగనుండవలెను, దానినిగూడ శుభ్రము చేయుము. స్వకుటుంబాభివృద్ధికై ప్రయత్నింపవచ్చును. కాని గ్రామపు క్షేమమును విడిచి స్వకుటుంబాభివృద్ధి నభిలషించి త్యజింపరాదు. అయినను మనము మనలోని ప్రతివారి లోపముల నెరుగగలయును. మనకు ప్రపంచమును గూర్చిన యొక్క జ్ఞానమెంతయుండునో నేనా సామర్థ్యమును గణించియుండను. కావున మనము నివసించు ప్రపంచమును గూర్చిన యొక్క కొద్దియైన సేవ చేయవచ్చు. తక్కువయైన నదియు కొలదియగును. తేటతెల్లముగా జెప్పిన: మనము మనలగూర్చి కొలదిగను, పరులగూర్చి హెచ్చుగను నాలోచింపవలయును. మన యింటిచెత్తను గొనిపోయి పొరుగింటివారి ముంగిట పారవేయుట సేవకాదు. ఇంతకంటె అపచారము మరియొకటి యుండదు. అందువలన నిరుగు పొరుగువారి సేవారూపముగ నీశ్వరారాధన ప్రారంభించుము గాక!" [హరిజన్]

అస్పృశ్యులెవరు? మనమే.

శ్రీయుత మహాదేవ దేశాయిగారు

సేగాం ఆశ్రమమున నిన్న మహాత్ముడుండగా ఒకగొప్పపండితుడు చూడబోయెను. ఆయన సర్వశాస్త్రపారంగతుడు, భగవద్గీతలలోని విషయమంతయు ఉపన్యాసపూర్వకము బోధించుటలో బాలప్రవీణులు. గాంధిమహాత్ముడు ఆ పండితునిని అస్పృశ్యత గీతలయందు చెప్పబడియున్నదాయని ప్రశ్నించెను. వారుదానికి అస్పృశ్యతశబ్ద నిర్వచనమునుబట్టి యుండునని జవాబిచ్చి అస్పృశ్యులు పాపచింతచేయువారును, దుర్భాషలాడువారును, పాపకార్యములను జేయువారును గీతానుసారము అస్పృశ్యులని సెలవిచ్చిరి.

గాంధి: ఈప్రకారము మనమెల్లరమును అస్పృశ్యులమే కావలయును. మనలో పాపరహితులెవ్వరము? చూతము, తుకడో మహారాజా (ఆశ్రమవాసి), మీరు నిష్పాపులేనా?

తుకడో: ఏవిధముగ నాలోచించినను, కానని తోచుచున్నది.

గాంధి: ఖాన్‌సాహెబుగారు, మీమాటేమి? (ఖాన్ అబ్దుల్ గఫ్ఫార్ ఖాన్‌సాహెబు సేగాం ఆశ్రమవాసులలోనివారు).

ఖాన్ – నేనును నిష్పాపిని గాను. ఎవరు పూర్ణులని చెప్పకొనగలరు?

గాంధి:– దీనినిబట్టి మనమందరమును అస్పృశ్యులమని తేలుచున్నది. దీనికయినను మనమితరులకంటె పవిత్రులమని కొనకుంటయే యుచితము. ఏలయనగా మనమితరులగూర్చి యెంత తెలిసినదానికంటెను మనలోపముల మనమే బాగుగ తెలుసుకొనవచ్చును. మనమెవరిని గూర్చియు తీర్మానించుట ఉచితముగాక పోవచ్చును. అందువలననే తులసీదాసమహాశయుడు "నాకంటెను నీచుడు దుష్టుడు వేరొకడుండడు" ని గానము చేసెను.

పండిత: మనము పాపవిముక్తులగుటకు శాస్త్రసహాయము గావలయునుగదా!

గాంధి: అవునాక! అస్పృశ్యత స్వరూపమును సమర్థించు శాస్త్రవిధిని నేను ప్రమాణముగా గొనక నిరాకరింతును. ఏలయున, నా కొనోక ప్రజాశాఖను జన్మకారణముగ అస్పృశ్యులని ఖండించుచున్నవి. అట్టిశాస్త్రములు మనను పాపవిముక్తులను చేయుటకుమారు మరికొంత యంటుగట్టి పాపభారమును వృద్ధిచేయుచున్నవి.

దైవసేవ

హరిజనసేవాసంఘముయొక్క సాధువొకడు ఇటీవల మహాత్మునిసన్నిధికి వచ్చెను. "సేవాసంఘములో మాకెలుక లేనియప్పుడు మేము దైవసేవయెట్టుల సేయవలయును" ని వారడిగిరి.

గాంధి: ఈశ్వరుని మనమెఱుగలేక పోవచ్చును. ఆయన సృజించిన ప్రపంచమును మనమెరుగుదుముగదా. ప్రపంచసేవయే యీశ్వరసేవయగును.

సాధు: సరియే; మనమీప్రపంచమున కంతటికిని సేవజేయుటెట్లు-

ఖద్దరు నేల ధరించవలెను?

— మహాదేవ దేశాయిగారు

రిచర్డ్ గ్రెగుగారు "ఖద్దరును గురించిన అర్థశాస్త్రము" అని ఒక పుస్తకము వ్రాసిన సంగతి ఈపత్రిక చదువువారలకు జ్ఞాపకముండవచ్చును. వారు తర్వాత రచించిన, "దౌర్జన్యరాహిత్యశక్తి" అను పుస్తకము ఇంకను ఎక్కువమందిని ఆకర్షించినది. దానిపై యూరోపాఖండములో పరిస్థితి మెరుగుపడుటకై ఇంగ్లాండులో ప్రఖ్యాతిజెందిన శాంతి ప్రయత్నమును చేయుచున్న క్యానన్ షెప్పర్డు, జార్జిలాన్స్‌బరీ, లార్డుపోన్సన్బీ మున్నగు శాంతిప్రియులు అతని సహాయమును సంపాదించినారు. కాని గ్రెగ్‌గారికి గాంధిమహాత్మునికి వలెనే ఖద్దరు కూడ దౌర్జన్యరాహిత్యోద్యమములో చేరినదే. అతడు ఎల్లప్పుడును దౌర్జన్యరాహిత్య సమర్థనవలెనే ఖద్దరు సమర్థనకును క్రొత్త ఆధారములను వెదకుచుండును. వారు ఇంగ్లాండునకు పోవు పడవలో వెళ్లుచు ఇటీవలనే వ్రాసిన ఈక్రిందిలేఖను కాయకష్టమనిన సిగ్గుపడువారుగాని, కాయకష్టమునకు ప్రాధాన్యమిచ్చినచో మెదడుతో పనిచేయగలశక్తి తగ్గవచ్చునని భయపడువారును చాల అభిరుచితో చదువగలరు.

"మరియు నేను ఖద్దరు కార్యక్రమమును గూర్చి ఇంకను ఎక్కువ జాగ్రతతో ఆలోచించుచున్నాను. అది చాల ముఖ్యమైనదని నేను పూర్వముకంటె ఇంకను ఎక్కువదృఢముగ నమ్మగలిగితిని. ఒక శాస్త్రప్రమాణము మాత్రము దానికి ఎక్కువ అనుకూలించుచున్నది. మానవుడు పుట్టుటలో హస్తము వృద్ధిజెందుటమూలమున మెదడును వృద్ధిచెందెనని జీవపరిణామ శాస్త్రవేత్తలు చెప్పుచున్నారు. మెదడు మనస్సుయొక్క భౌతికావయవము కాబట్టి, చేతిఉపయోగముయొక్క ఫలితము మనస్సుకుగూడ తగులుచుండును. వ్యక్తికిగాని, సంఘమునకుగాని ఆరోగ్యమును చేకూర్చుటకై క్రొత్తమార్పులు చేయవలసియున్నచో, అందు కాయకష్టము ఒకదానినిగ చేర్చవలసియుండును. వ్యక్తులవిషయములలో ఈసంగతి మనోవ్యాధులవిషయములో ఇదివరకే ఒప్పుకొనబడియున్నది. మనోవ్యాధుల చికిత్సకై ఏర్పాటుచేయబడియుండు ఆశ్రమములలో ఇప్పుడు "వృత్తిచికిత్స" ఎక్కువగ చేయబడుచున్నది. ఈ చికిత్సలో నేత, కొయ్యపని, బంకమట్టిపని, అల్లికము మున్నగు పనులు పెట్టుదురు. ఇది రోగులకు జీవితమునందు ఆనందము నొసగూర్చుటకును, ఉత్సాహము నిచ్చుటకును, ఆత్మగౌరవబుద్ధి నికలిగించి ఓర్పుపొందుటకును ఎక్కువ ఉపకరించగలదు. మన సంఘమువంటి రోగిష్టి సంఘము పక్షమునకూడ ఇదే నిజమని నా నమ్మకము. విశేషముగ పెద్దపెద్దపరిశ్రమలు వ్యాపించిన పాశ్చాత్యదేశములలో సామాన్యజనులయందు ఖద్దరువంటి దేదో యొకటి ఉపయోగించబడవలెను. [హరిజన్]

Printed and Published by B. Ramakrishna Reddy at the Golkonda Power Press Hyderabad. Editor K. Balakrishna Reddy.